జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 20 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 165 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:39 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

- ఇరు దేశాల మధ్య సంబంధాలపై చర్చ
- సానుకూల సమావేశంగా ప్రధాని మోడీ వెల్లడి

న్యూఢిల్లీ,ఆగస్టు19(ప్రజాజ్యోతి): భారత్-చైనా సంబంధాలలో ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. భారత్, చైనా మధ్య సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయని ప్రధాని

మిగతా1 2లో..

## 40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం

ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో కీలక ముందడుగు వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో

మిగతా 2లో..

## ఉపరాష్ట్రపతి కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

న్యూఢిల్లీ,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీకి నిలపాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ఈ మేరకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తెలంగాణకు చెందిన విశ్రాంత జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి పేరును ఇండియా కూటమి మంగళవారం ఖరారు చేసింది. జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి.. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు. 2007 నుంచి

మిగతా 2లో..





# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

- పార్టీలకతతీంగా ఎన్టీఆర్ స్ఫూర్తితో ఓటేద్దాం
- రాజ్యాంగ పరిరక్షణకు ఈ ఎన్నిక ఎంతో ముఖ్యం
- తెలుగు రాష్ట్రాల పార్టీల నేతలకు సీఎం రేవంత్ వినతి

హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): పార్టీలకు అతీతంగా తెలుగవాడైన జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయనను కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయలేదని, ఇండియా కూటమి అభ్యర్తిగా మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. పివిని నంద్యాల నుంచి ఎన్నుకునే సమయంలో ఆనాడు ఎన్టీఆర్ ఏకగ్రీవ ఎన్నికకు పిలుపునిచ్చారని, ఆయన స్ఫూర్తితో మనమంతా తెలుగువాడైన సుదర్వన్ రెడ్డిని గెలిపించుకుందామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన

మిగతా 2లో..

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

- తక్షణమే యూరియా కోటా విడుదల చేయండి
- కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి వినతి
- పార్లమెంట్ ముందు తెలంగాణ ఎంపిల నిరసన

హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): తెలంగాణ రైతాంగానికి అవసరం మేరకు యూరియాను తక్షణం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణపై వివక్ష చూపించొద్దని అన్నారు. కేటాయించిన వాటా మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా చేయకపోవడంతో తలెత్తుతున్న సమస్యలను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కేంద్ర మంత్రులకు వివరించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ రాష్ట్రానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు

మిగతా 2లో..

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్

- నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లు
- త్వరలో అసెంబ్లీలో చర్చకు రానున్న సమయంలో పిటిషన్లు
- పిటిషన్లతో మరోమారు కాళేశ్వరంపై సర్వత్రా చర్చ



హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్..

మిగతా 12లో..

## బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

- ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- నేడు పార్లమెంట్‌ముందుకు బిల్లు వచ్చే అవకాశం
- కోటా బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం
- కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి ఓకే
- కేంద్ర కేబినేట్ పలు కీలక నిర్ణయాలు



న్యూఢిల్లీ,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): ఆన్‌లైన్ బెట్టింగ్‌ను అరికట్టే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకురాబోతోంది. దీనికి ప్రధాని మోదీ నేతృత్వంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆమోదముద్ర వేసినట్లు- సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రధాని మోడీ అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో కేంద్ర కేబినెట్ భేటీ- అయ్యింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. భేటీ- అనంతరం కేబినెట్ నిర్ణయాలను

మిగతా 12లో..



## భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

- శ్రమిస్తే ఐటి రంగంకన్నా మిన్నగా ఉద్యోగాలు
- వ్యవసాయశాఖమంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటీలో అక్షయ డైనింగ్ హాలును మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. భారతదేశంలోనే అన్ని సౌకర్యాలతో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు- చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని

మిగతా 12లో..

## పెట్రో, డీజిల్‌పై పన్నులు ఎత్తేయాలి

- గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- చేనేతపై 5శాతం జీఎస్టీ పూర్తిగా ఎత్తేయాలి
- జీఎస్టీ కౌన్సిల్ భేటీ సందర్భంగా కేటీఆర్ లేఖ

హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): ఈ నెల 20న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రానికి బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం

మిగతా 12లో..

# ఆగని వానలు..

## రాష్ట్రంలోని ప్రాజెక్టులకు జలకళ

- ప్రధాన జలాశయాల్లో గేట్లు ఎత్తివేత
- ప్రాజెక్టుల సందర్శనకు పర్యాటకులు రాక
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీర
- జలదిగ్భంధంలోనే ఏడుపాయల
- మంగపేటలో 18.6 సెం.మీ. వర్షపాతం
- పలుచోట్ల నీట మునిగిన పంట చేలు
- కల్వర్టులపై నుంచి పారుతున్న నీరు



హైదరాబాద్,ఆగస్ట్19(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నదులు, కాలువలు పొంగిపోర్లుతున్నాయి. దీంతో ప్రాజెక్టులకు వరద పోటెత్తింది. ఈ మేరకు పలు ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువ ప్రాంతాలకు నీటి విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఆ దృశ్యాన్ని చూడటానికి పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్తున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం,జూరాల, తుంగభద్రససింగూరు వంటి ప్రాజెక్టులకు ప్రజలు తరలివస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి నీటి విలువ వివరాలను తాజాగా అధికారులు వెల్లడించారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో 39 గేట్లు- ఎత్తివేసినట్లు- అధికారులు తెలిపారు. ప్రాజెక్టు నుంచి దిగవ భాగానికి 1.51లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. శ్రీశైలానికి 3.29 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉందని.. చెప్పారు. ఈ మేరకు శ్రీశైలంలో

మిగతా 2లో..

## ఇందిరమ్మ ఇళ్ల అవతవకలపై విచారణకు ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

మిగతా 12లో..

## రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపైహెచ్‌ఆర్‌సి సీరియస్

నివేదిక సమర్పించాలని ఆదేశం
తక్షణమే కేబుల్ వైర్లు కట్ చేయండి
ప్రమాదకారక కేబుళ్లను లేకుండా చూడాలి
అధికారులకు డిప్యూటి సీఎం భట్టి ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి):" హైదరాబాద్ రామంతపూర్‌లో శ్రీ కృష్ణుని శోభాయాత్రలో రథానికి కరెంట్‌తీగలు తగిలి షాక్

మిగతా 12లో..

# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

- రాజకీయ రిజర్వేషన్ల అవసరం లేదు
- ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించడం లేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీ ప్రత్యామ్నాయం
- వికారాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు రాంచంద్రరావు



వికారాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటిసారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను బీజేపీ శ్రేణులు గజమాలతో సన్మానించారు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు

మిగతా 12లో..

# సంపాదకీయం


## కేంద్రం యూరియా రాజకీయం !

యూరియా కొరత,సరఫరాపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. బిజెపినేతలు కూడా సమస్యను పరిష్కరించేందుకు సాయం చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రైతులు పొలాలు వదిలి క్యూలో నిలబడి పోరాటం చేస్తున్నారు. చాలాకాలం తరవాత మళ్లీ యూరియా కోసం క్యూలు కడుతున్నారు. ఇది స్థానిక బిజెపి నేతలకు కనిపించక పోవడం దారుణం. సమస్యలను తెలుసుకుని వారధిగా నిలవాల్సిన స్థానిక బిజెపి నేతలు రాజకీయ విమర్శలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.వీరు ప్రజలకోసం పాలిస్తున్నారా లేక,విపక్ష పార్టీలను వేధించేందుకు పాలిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. పార్లమెంట్ వేదికగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోక పోవడం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగానే చూడాలి. యూరియా కోసం పార్లమెంట్ ఎదుట రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోని కేంద్రం తీరు క్షంతవ్యం కాదు. ఇది రైతులను మోసించడమే తప్ప మరోటి కాదు. వ్యవసాయరంగంపై సరైన అవగాహన లేని పాలకుల తీరుకారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. యూరియా ఎంత ఇచ్చాం..ఎంత అవసరం అన్నది కూడా తెలియకుండా విమర్శలతో కాలం గడిపితే నష్టపోయేది రైతులే అని తెలుసుకోవాలి. రైతులకు అసవరమైన ఎరువులు,పురుగుమందులు, విత్తనాల కోసం రోడ్డెక్కకుండా చూడడం ప్రథమం. ఇవి కూడా చేయకుండా కల్లబొల్లి కబుర్లతో కాలం గడిపస్తున్నారు. ప్రకృతి సేద్యం, సేంద్రియ సాగు, జీవ ఎరువుల ముసుగులో రాష్ట్రాల ఎరువుల కేటాయింపులకు కోతలు విధించిందని ఆరోపిస్తున్నారు. ఏటేటా ఐదు నుంచి పది శాతం ఎరువుల వినియోగం పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి ముందు కార్యాచరణ అవసరం. రైతుల్లో చైతన్యం తీసుకుని రావాలి. అలాగే రైతులకు అవసరమైన సేంద్రియ ఎరువులను సిద్ధం చేయాలి. అలాగే సేంద్రియ ఎరువుల ఉత్పత్తిని పెద్ద ఎత్తున చేపట్టాలి. ఇవేవీ చేయకుండా యూరియా కోటాను ఈ మేరకు కుదించడం సరికాదు. కేంద్రం కేటాయింపులు పెంచాల్సిందిపోయి కుదించడటం సేద్యాన్ని, రైతులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేయడమే కాగలదు. ఖరీఫ్ రైతుకు అదనకు అవసరమైన యూరియా పుట్టని దుస్థితి దాపురించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి తార్కాణం. మరోవైపు ఎరువులపై రైతులకు ఇచ్చే సబ్సిడీని భారంగా భావించిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులను తగ్గిస్తూ వస్తోంది. పర్యావరణం, ప్రజల ఆరోగ్యం కూడా ముఖ్యమే. ఇందుకు ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. కానీ అందుకు తగినకార్యాచర ఒకటి తయారు కావాలి. రైతులకు సేంద్రియ ఎరువులు అందుబాటులోకి తీసుకుని రావాలి. ఇవేవి చేయకుండా అమ్మకాలపై ఆంక్షలు పెట్టడం సరికాదు. గతేడాది పదిశాతం కేటాయింపులు తగ్గించిందని ఎపి రైతులు వాపోతున్నారు. ఆంధ్రా రాష్ట్రంలో నిరుడు 39 లక్షల టన్నుల అమ్మకాలు జరగ్గా 35 లక్షల టన్నులకు ఈ ఏడాది కేటాయింపులు కుదించబడ్డాయి. నాలుగు లక్షల టన్నులు తగ్గిపోయాయి. కేంద్రం ఎరువుల కేటాయింపులను తగ్గిస్తే మారు మాట్లాడకుండా కూటమి నేతలు భారాన్ని రైతులపైకి నెట్టేసారు. కేంద్ర మంత్రులు, ఎన్‌డిఎ ఎంపిలు ప్రధాని మోడీని మాటమాత్రం అడగడం లేదు. వ్యవసాయ రాష్ట్రాలైన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌కు, ఇక్కడి రైతాంగానికి మోడీ ప్రభుత్వం అన్యాయం తలపెట్టినా కూటమి నేతలు, బిజెపి నేతలు, కేంద్రమంత్రులు చోద్యంచూస్తున్నారు. 2024 ఖరీఫ్‌లో ఎ.పి. యూరియా వినియోగం 6.32 లక్షల టన్నులు కాగా 2025లో 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గింది. నెలనెలా కేటాయింపులు, వచ్చినది చూస్తే కోత ఇంకా ఎక్కువే.ఉదాహరణకు జులైలో 3.05 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 2.85 లక్షల టన్నులే వచ్చాయి. ఈ కోతలు ఒక వైపు కొనసాగుతుండగా, గతేడాది ఖరీఫ్‌లో ఎప్పటి కంటే నైరుతి రుతుపవనాలు ఈ మారు మే 26న రాష్ట్రంలోకి ప్రవేశించడంతో సీజన్ నెల రోజులు ముందుకొచ్చింది. రాయలసీమ, మరికొన్ని ప్రాంతాల్లో రైతులు ముందస్తుగా పంటలు సాగు చేయడంతో ఒక్కసారిగా యూరియాకు డిమాండ్ వచ్చింది. ధరలు, తెగుళ్లు, నీటి సదుపాయం ఇత్యాది కారణాలతో రైతులు పంటలను మారుస్తున్నారు. యూరియా డిమాండ్‌కు పంటల సరళిలో చోటు- చేసుకున్న మార్పులు కొంత వరకు కారణం. కేంద్రం కోతలను మేనేజ్ చేసే పనిలో వ్యవసాయశాఖ తలమునకలై ఈ పరిస్థితులను అంచనా వేయలేకపోయింది. ఇవన్నీ కలిసి ఖరీఫ్ రైతును ఎరువుల కోసం రోడ్డెక్కేలా చేన్నాయి. ఎరువులు అందుబాటులో ఉన్నాయని కొరత లేదని ప్రభుత్వం ఎంతగా మభ్యపెట్టాలని ప్రయత్నించినా ఆ ప్రచారంలో నిజం లేదనడానికి పెద్ద పెద్ద క్యూలైన్లలో గంటల కొలది పడిగాపులు పడుతున్న అన్నదాత అవస్థలు కళ్లకుకడుతున్నాయి. సగం జిల్లాల్లో యూరియా, డిఎపి లభ్యత అవసరం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వ లెక్కల్లో పొంతన లేకుండా మాట్లాడుతోంది. మార్క్‌ఫెడ్ వద్ద బఫర్ స్టాక్ అంటున్నా ఎటు తరలుతున్నాయో తెలీదు. ఇదే అదనుగా ప్రైవేటు డీలర్లు బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముతున్నారు. వేరే ఎరువుకు లింక్ పెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వమే పెద్ద ఎత్తున నానో ఎరువులను అంటగట్టడంతో వాటిని వదిలించుకునేందుకు తంటాలు పడుతున్నారు. క్షణాల్లో సమాచారం అందించే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వాట్సాప్, రియల్ -టైం గవర్నెన్స్‌లు, డాష్ బోర్డులు రైతుల యూరియా కష్టాలను ఎందుకు పసిగట్టలేకపోతున్నాయో ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికే తెలియాలి. రైతులకు మేలు చేసే విధంగా వ్యవసాయశాఖతో పని చేయించాలి. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు ఎంపిలు ఆరోపించారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్‌ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు.కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు ఆరోపించారు.

## ఉపరాష్ట్రపతి కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

2011 మధ్య సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి విధులు నిర్వహించారు. ఆ తర్వాత గోవా లోకాయుక్తగా సైతం ఆయన పని చేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారం గ్రామం. ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని మోదీ ప్రభుత్వంలోని పలువురు కేంద్ర మంత్రులు



పిలుపునివ్వగా, ఇండియా కూటమి నీళ్లు చల్లింది. ఆ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును తెరపైకి తీసుకువచ్చింది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో దక్షిణాదికి ప్రాతినిధ్యం కల్పిస్తున్నట్లు సీపీ రాధాకృష్ణన్‌ను తమ అభ్యర్థిగా బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇండియా కూటమి సైతం ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన వ్యక్తినే ఎంపిక చేయాలని భావించింది. అందులోభాగంగా తెలంగాణకు చెందిన జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి పేరును ఎవరూ ఊహించని విధంగా తెరపైకి తీసుకు వచ్చింది. మంగళవారం న్యూఢిల్లీలో ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాల పార్టీల నేతలు సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో అభ్యర్థిని నిలపాలని కీలక నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ఇండియా కూటమి నుంచి డీఎంకే ఎంపీ తిరుచ్చి శివను రంగంలోకి దింపుతారంటూ ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ అకస్మాతుగా రాజీనామా చేశారు. అనారోగ్య కారణంగానే తాను ఈ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు- ఆయన ప్రకటించారు. కానీ ఆయనకు ఇంకా రెండేళ్లకు పైగా పదవి కాలం ఉన్నప్పటికీ ఎందుకు రాజీనామా చేశారంటూ మోదీ ప్రభుత్వంపై ఇండియా కూటమిలోని పలు రాజకీయ పార్టీల నేతలు విమర్శలు సంధించారు. ఇక జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. ఇక ఎన్డీయే కూటమి అభ్యర్థిగా బరిలో దిగుతారంటూ.. పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. అయినా చివరకు ఆ పదవి ప్రస్తుత మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వరించింది. దీంతో ఆయన ఉప రాష్ట్రపతి పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. అయితే ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి పదవులకు వివిధ రాష్ట్రాల గవర్నర్లను ఎన్డీయే ఎంపిక చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాష్ట్రపతిగా ద్రౌపది ముర్మతోపాటు- ఇటీవల ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన జగదీప్ దన్‌ఖన్ సైతం ఈ పదవి చేపట్టేముందు గవర్నర్‌గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. అలాగే సీపీ రాధాకృష్ణను సైతం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఈ క్రమంలో దక్షిణ్యాదికే చెందిన మాజీ సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిని ఎంపిక చేయడం ద్వారా ఇండియా కూటమి అధికారెన్‌డిఎకు షాక్ ఇచ్చింది.

# తెలుగు వాడిని ఉపరాష్ట్రపతిగా ఎన్నుకుందాం

మొదటిపేజీ తరువాయి..

లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి. తెదేపా, వైకాపా, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ- పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతిగా గెలిపించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలంగాణ ప్రజలకు గర్వ కారణమని అన్నారు. కేసీఆర్, చంద్రబాబు, జగన్, ఒవైసీ ఒకే మాటపై నిలబడి పార్టీలకతీతంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశంలో రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని.. ఓట్ల చోరీతో దేశాన్ని పరిపాలించాలని చూస్తున్నారని అన్నారు సీఎం రేవంత్. రాజ్యాంగాన్ని రక్షించడం అందరి బాధ్యత అని.. రాజ్యాంగ సంస్థలను రక్షించుకోవడం ఇప్పుడు అవసరమని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చేస్తున్నవారిని ఓడించాలని.. రైతు కుటుంబంలో జన్మించిన సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించడమే కాకుండా.. రాజ్యాంగ నిపుణుడిగా సుదర్శన్ రెడ్డికి పేరు ఉందని అన్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించినందుకు ఇండియా కూటమికి తెలంగాణ తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు సీఎం రేవంత్. తెలుగు రాష్ట్రాల ఎంపీలంతా ఒకతాటిపైకి వచ్చి సుదర్శన్ రెడ్డిని గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు, పొంగులేటి, పొన్నం ప్రభాకర్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతులకు అన్యాయం చేయొద్దు

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే సరఫరా చేయడం వల్ల ఇబ్బందులు రైతాంగానికి తలెత్తాయని పేర్కొన్నారు. ఈ విషయంలో పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకి సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. యూరియా సరఫరా విషయంలో సీఎం రేవంత్ స్వయంగా కేంద్ర మంత్రికి వివరించడమే కాకుండా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలు దఫాలుగా లేఖలు రాసిన విషయాన్ని ప్రస్తావించారు. కానీ రాష్ట్ర అవసరాల మేరకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రం వివక్ష చూపుతోందని అన్నారు. రైతుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా ఎంపీలు ఆందోళన సాగిస్తున్నప్పటికీ కోటా మేరకు యూరియా విడుదల చేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆక్షేపించారు. అవసరమైన మేరకు తక్షణం యూరియా సరఫరా చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న యూరియా సమస్యను పరిష్కరించాలంటూ పార్లమెంట్ ఆవరణలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ఆందోళనకు దిగారు. వారితోపాటు- కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకగాంధీ నిరసనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులపై వివక్ష చూపిస్తోందని ఆరోపించారు. తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బంది పెడుతున్నారని ఎంపీలు మండిపడ్డారు. యూరియాను భాజపా పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. యూరియా పంపిణీ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని విమర్శించారు కాంగ్రెస్ ఎంపీలు. మంగళవారం పార్లమెంటు ఆవరణలో యూరియా కొరతపై మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. తెలంగాణపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ. తెలంగాణపై కేంద్ర వైఖరికి నిరసనగా పార్లమెంటు- ఆవరణలో ఆందోళనకు దిగారు. తెలంగాణకు మొత్తం 9 లక్షల టన్నుల యూరియా రావాల్సి ఉండగా 3 నుంచి 4 లక్షల టన్నుల యూరియా మాత్రమే ఇచ్చినట్లు- ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఫెర్టిలైజర్స్ పార్లమెంటరీ కమిటీ- ఛైర్మన్ క్రితీ ఆజాద్ ను సోమవారం ఎంపీలు అంతా కలిసి ఈ అంశంపై వివరించినట్లు- చెప్పారు. మంగళవారం జీరో అవర్ లో దీనిపై ప్రశ్నించనున్నట్లు- చెప్పారు. కూటమి ప్రభుత్వాలున్న రాష్ట్రాలకు యూరియా పంపుతూ.. విపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై వివక్ష చూపిస్తున్నట్లు- ఆరోపించారు.

# ఆగని వానలు..

మొదటిపేజీ తరువాయి..

10, సాగర్‌లో 26 గేట్లు- ఎత్తినట్లు- అధికారులు ప్రకటించారు. మంచిర్యాల ఎల్లంపల్లి ప్రాజెక్టు 35 గేట్లు- ఎత్తి, లక్షా 83 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు- పేర్కొన్నారు. అలాగే నిర్మల్, కడెం ప్రాజెక్టు 2 గేట్లు- ఎత్తి, 16 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. మహబూబ్ నగర్ పరిధిలోని జూరాల ప్రస్తుత నీటిమట్టం 317.370 మీటర్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లుగా ఉందని పేర్కొన్నారు. దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ ప్రాజెక్టుకు వరద తగ్గినట్లు- తెలిపారు. ఒక గేట్ ఎత్తి 750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. నల్లగొండ జిల్లాలోని మూసీ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నట్లు- అధికారులు తెలిపారు. ఈ మేరకు 8 గేట్లు- ఎత్తి దిగువకు 10,279 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు- చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 642.79 అడుగులుగా ఉందని, ప్రస్తుతానికి 642.79 అడుగుల నీటిమట్టానికి చేరుకుందని చెప్పారు. అలాగే.. పులిచింతల ప్రాజెక్టుకు కూడా భారీగా వరద ప్రవాహం ఉందని పేర్కొన్నారు. 14 గేట్లు- ఎత్తి దిగువకు 4,18,092 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వివరించారు. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 167.485 అడుగులుగా ఉందని వెల్లడించారు. జిల్లాలోని మరో భారీ ప్రాజెక్టు అయిన నాగార్జున సాగర్‌కు భారీ వరద కొనసాగుతున్నట్లు- అధికారులు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో 26 గేట్లు- ఎత్తి దిగువకు 3,98,660 క్యూసెక్కులు నీటిని విడుదల చేసినట్లు- వెల్లడించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థం 312.0450 టీ-ఎంసీలుగా ఉంటే..ప్రస్తుతం 298.12 టీ-ఎంసీలకు చేరుకుందని స్పష్టం చేశారు. సంగారెడ్డి సింగూరు ప్రాజెక్టులోకి కూడా వరద కొనసాగుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థం 29.917 టీ-ఎంసీలుగా ఉంటే.. ప్రస్తుతం 19.534 టీ-ఎంసీలుగా నీటి నిల్వ ఉందని అధికారులు వెల్లడించారు. ఇకపోతే అధిక వర్షాల కారణంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా వరద నీరు రావటంతో ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో పెరిగింది. ఎస్.ఆర్.ఎస్.పి ప్రాజెక్టు నుండి అధికంగా 1,73,578 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టుకు వచ్చిచేరుతుంది. కడెం ప్రాజెక్టు నుండి 11 వేల క్యూసెక్కుల వరద నీరు, వర్షం ద్వారా 71 వేల క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఇన్ ఎ÷-లో 2,55,707 క్యూసెక్కులు కాగా అధికారులు 35 గేట్లు- తెరిచి 3,46,846 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో 16.7912 టీ-ఎంసీల నీరు నిల్వ ఉంది. గోదావరి పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాటు- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదనీటి వల్ల భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. మంగళవారంఉదయానికి గోదావరి నీటిమట్టం 37 అడుగులకు చేరింది. స్నాన ఘట్టాల వద్ద చాలా మెట్లు- వరద నీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట వరకు వరద నీరు చేరింది. దీంతో నదిలో స్నానాలు ఆచరించే భక్తులు లోపలికి వెళ్లొద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం, సీతమ్మ విగ్రహం వరద నీటిలో మునిగాయి. సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. వన దుర్గ ఆనకట్టకు 69,000 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో ఏడుపాయల పుణ్యక్షేత్రం ఆరు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉంది. గర్భగుడినీ మంజీరా ముంచెత్తింది. రాజగోపురంలో ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు- చేసి అమ్మవారి దర్శనాన్ని కల్పిస్తున్నారు. మంజీరా పరివాహక ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఇన్‌ఎ÷-లో 39,009 క్యూసెక్కులు ఉండగా.. ఔట్‌ఎ÷-లో 43,466 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 29.917 టీ-ఎంసీలు కాగా.. ప్రస్తుతం 19.534 టీఎంసీలుగా నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా వానలు దంచికొడుతున్నాయి. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. పలుచోట్ల రోడ్లు, కల్వర్టులు తెగిపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఇండ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాలు నీట మునగడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో అత్యధికంగా ములుగు జిల్లా మంగపేటలో 18.6 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదయింది.



ఏటూరునాగారం 16.1, వెంకటాపురం (ములుగు)లో 12.1 సెం.మీ., జైనథ్ (ఆదిలాబాద్)లో 11.6, మల్లూరు (ములుగు)లో 11.6 సెం.మీ., వాంకిడి (ఆసిఫాబాద్)లో 11.3, సాత్నాల (ఆదిలాబాద్)లో 11, ములుగు జిల్లా తాడ్వాయిలో 10.4, కన్నాయిగూడెంలో 10.2, ధర్మవరంలో 10.2, మేడారంలో 10.2, ఆదిలాబాద్ జిల్లా సిరికొండ 9.7, రాంనగర్ 8.9, గుడిహత్నూరులో 8.9, జంబుగ (ఆసిఫాబాద్)లో 8.6 సెం.మీ., సర్వాయిపేట (భూపాలపల్లి) 8, ధనోరా (ఆసిఫాబాద్) 7.5, ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో 7.5, కెరమెరిలో 7.3, ఆదిలాబాద్ అర్బన్‌లో 7.1, బిక్నూర్ (కామారెడ్డి) 6.8, వాజేడు (ములుగు) 6.7, ఉట్నూరు (ఆదిలాబాద్) 6.5, సిర్పూర్ (టి) (ఆసిఫాబాద్) 6.4, ఇచ్చోడ 6.3, మెదక్ జిల్లా కాగజ్‌మద్దూరులో 6.2 సెంటీ-మీటర్ల చొప్పున వర్షపాతం నమోదయింది.

## ఒక్క ఫోటో వెయ్యి భావాలకు సమానం

హైదరాబాద్,ఆగస్టు19(ప్రజాజ్యోతి): ఒక్క ఫోటో వెయ్యి భావాలను తెలియచేస్తుందని, రాష్ట్రంలో ఫోటోజర్నలిస్టుల సంక్షేమానికి వారిలో ప్రొఫెషనలిజం పెంపొందించేందుకు చర్యలు చేపడుతామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీలలో విజేతలకు నేడు బహుమతి, నగదు పురస్కారం అందించే కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, మీడియా అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక, సిఎం కార్యాలయం సీపీఆర్‌ఓ మల్సూర్‌లు అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, కాలాన్ని బంధించి మధుర స్మృతులను అందించే శక్తి ఒక్క ఫోటోగ్రఫర్లకే ఉంటుందని, వారిని ప్రోత్సహించే దిశగా ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫోటోగ్రఫీడేను అధికారికంగా నిర్వహించి, ఫోటో కాంపిటిషన్లలో విజేతలను నగదు బహుమతులు, మెమెంటోలను ప్రదానం చేస్తున్నామని వెల్లడించారు. మాయని జ్ఞాపకాల, తీయాని కల ఫోటోగ్రఫీ అని పేర్కొంటూ, ఎన్నో దశాబ్దాలు గడిచినా ఒక్క ఫోటో మాయని గత స్మృతుల్ని తెలియ చేస్తుందని అన్నారు. రాజీవ్ గాంధీ హత్యోదంతాన్ని గుర్తు చేస్తూ, ఆ సంఘటనలో ఉన్న ఫోటోగ్రాఫర్ తీసిన చిత్రం ద్వారానే హంతకులను పట్టు-కున్న ఉదంతాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేది ఫోటో జర్నలిస్టులని అన్నారు. స్వాతంత్రోద్యమం నుండి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రచార మాధ్యమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, వీటిలో ఫోటోగ్రఫీకి అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక మాట్లాడుతూ, కాలం గడచినా, ఫోటోలు మాత్రం చెక్కుచెదరకుండా గత మధుర స్మృతులను మిగులుస్తాయని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాలన్నీ సమాచార శాఖ ఆధ్వర్యంలో గత 28 ఏళ్లుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసారి 5 విభాగాలకు నిర్వహించిన ఫోటో కాంపిటీషన్‌కు 94 మంది పాల్గొని 744 ఫోటోలను పంపించారని చెప్పారు.

## ప్రధానితో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

నరేంద్ర మోదీ తెలిపారు. గత ఏడాది రష్యాలోని కజాన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో తన భేటీ- అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చిందన్నారు. భారత పర్యటనలో ఉన్న చైనా విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీ మంగళవారం ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. అనంతరం ప్రధాని ఈ మేరకు ట్వీట్ చేశారు.వాంగ్ యీని కలవడం ఆనందంగా ఉంది. గతేడాది కజాన్‌లో జిన్‌పింగ్‌తో సమావేశమైనప్పటినుంచి.. ఇరుదేశాల సంబంధాలు స్థిరమైన పురోగతిని సాధించాయి. పరస్పర



ప్రయోజనాలు, సున్నిత అంశాలను గౌరవించడం ద్వారా ఇది సాధ్యమైంది. చైనాలోని తియాంజిన్‌లో నిర్వహించనున్న 'షాంఘై సహకార సంస్థ' శిఖరాగ్ర సదస్సు సమయంలో జిన్‌పింగ్‌తో సమావేశం కోసం ఎదురు చూస్తున్నాను. భారత్, చైనాల మధ్య స్థిరమైన, నిర్మాణాత్మక సంబంధాలు.. ప్రాంతీయ, ప్రపంచ శాంతికి, అభివృద్ధికి దోహదపడతాయని ప్రధాని మోదీ'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డొభాల్ తదితరులతో వాంగ్ యీ సమావేశమైన విషయం తెలిసిందే. పరస్పర గౌరవం, సున్నితత్వం, ప్రయోజనాల ఆధారంగా ఇరుదేశాల సంబంధాలు ముందుకు సాగాలని జైశంకర్ ఆకాంక్షించారు. చైనాలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1వ తేదీల్లో జరిగే ఎస్‌సీవో సదస్సుకు ప్రధాని మోదీ హాజరవుతున్నారని అజిత్ డొభాల్ అధికారికంగా ప్రకటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక నివాసం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీని సాదరంగా ఆహ్వానించారు. ఇది కేవలం ఒక సాధారణ టీ-సమావేశం మాత్రమే కాదు. అత్యంత కీలకమైన దౌత్య సమావేశమని చెప్పవచ్చు. రెండు దేశాల మధ్య గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ భేటీ-కి చాలా ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధానంగా 2020లో లడఖ్ గాల్వాన్ లోయ వద్ద జరిగిన ఘర్షణ తర్వాత భారత్-చైనా సంబంధాలు మరింత ఉద్రిక్తంగా మారాయి. అలాంటి సమయంలో ఇద్దరు ప్రముఖ నేతలు ఒకే టేబుల్ వద్ద కలవడం ఆసక్తికరంగా మారింది. వాంగ్ యి మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇది భారత్-చైనా సంబంధాలలో పురోగతి సాధించే విషయమని చెప్పొచ్చు. ఈ సమావేశం సైనిక, దౌత్యపరమైన చర్చలను ముందుకు తీసుకెళ్లడం పై దృష్టి సారించింది. 2020 నుంచి రెండు వైపులా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించడానికి ఇరు దేశాలు కష్టపడుతున్నాయి. మోదీ, వాంగ్ యి ఈ సమ్మిట్ కోసం ఎజెండాను నిర్ణయించనున్నారు. దీంతోపాటు- రెండు దేశాల మధ్య సహకారాన్ని ఎలా బలోపేతం చేయడం, ఇటీ-వలి ద్వైపాక్షిక సంబంధాల గురించి కూడా చర్చించే అవకాశం ఉంది. ఉద్రిక్తతలను తగ్గించడానికి, సంబంధాలను బలోపేతం చేయడానికి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## 40 అంతస్థుల భారీ రాకెట్ నిర్మాణం


మొదటిపేజీ తరువాయి..

నిమగ్నమైనట్లు- ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం లో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యునికేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందన్నారు. అబ్దుల్ కలామ్ జీ తయారు చేసిన తొలిరాకెట్ 17 టన్నుల లిఫ్టఆఫ్ బరువుతో.. 35 కిలోల ఉపగ్రహాన్ని దిగువ భూకక్ష్యకు చేర్చింది. కానీ, నేడు 75,000 కిలోల బరువైన పేలోడ్‌ను దిగువ భూకక్షయకు చేర్చడంపై పనిచేస్తున్నాం. అందుకు అవసరమైన రాకెట్ 40 అంతస్తుల భవనం అంత ఎత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు కక్ష్యలో 55 ఉపగ్రహాలు ఉన్నాయని చెప్పారు. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వీటి సంఖ్య మూడు లేదా నాలుగు రెట్లు- పెరగనుందన్నారు.
ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్-7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్షయలో ఉన్న జీశాట్-7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది. ఉస్మానియాలో జరిగిన స్నాతకోత్సవంలో నారాయణన్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. భారత అంతరిక్ష కార్యక్రమానికి ఆయన చేసిన సేవలకు గాను ఈ పురస్కారం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా దీనిని అందుకొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల అవతవకలపై విచారణకు ఆదేశం


మొదటిపేజీ తరువాయి..

తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు- ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# బుద్ధ భగవాన్ మార్గాన్ని బాగా ప్రచారం చేయాలి

### భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్



**వాంకిడి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** బుద్ధ భగవానుడి పంచశీల మార్గం అందరికీ చేరి విధంగా , ప్రతి ఒక్కరు జీవిత సత్యాన్ని తెలుసుకొని అభివృద్ధి సాధించేలా బాగా ప్రచారం చేయాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నీ బుద్ధ విహార్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమం పాల్గొని ఆయన మాట్లాడారు. భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 18 వరకు నిర్వహించిన బౌద్ధ ఆచార్య దమ్మ ప్రచారక్ శిక్షణ తీసుకొని మంగళ వారం వాంకిడికి వచ్చిన భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, బౌద్ధ ఉపాసకులు పాండురంగ జాడే ,సమాజా అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే,లను వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి మనిషిలో పంచశీలాలు లోపించడం వల్లనే అంగారిన వర్గాలు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆయన అన్నారు.సీనియర్ బౌద్ధ ఉపాసకులు భారతీయ బౌద్ధమసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే మాట్లాడుతూ విద్యావంతులు బౌద్ధ సెమినార్లకు హాజరై సమాజాన్ని మంచి మార్గం వైపు నడిపించడానికి కంకణబద్ధులు కావాలని అన్నారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి మాట్లాడుతూ అంబేద్కర్ చూపించిన మార్గంలో ప్రతి యువత ముందుకు వచ్చి నాడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే, కార్యదర్శి రామ్టెకే ప్రతాప్, మాలి సంక్షేమ సంఘం నాయకులు నానాజీ, బౌద్ధ సంఘం నాయకులు దుర్గం మనోజ్, భీంరావ్, అన్నారావు, శంకర్, పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న బోధన అభ్యాసన మేళా

### - ఉపాధ్యాయుల సృజనాత్మకతకు అందరి ప్రశంసలు



**జైపూర్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** జైపూర్ మం డల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశా లలో నిర్వహించిన బోధనా భ్యాసన సామాగ్రి మేళా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు అందరినీ ఆకట్టుకుంది. మండల విద్యాధికారి బోనగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు రూపొందించిన బోధన సాధనాలు ప్రదర్శింపబడ్డాయి.జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి సత్యనారాయణమూర్తి, చౌదరి, తాసిల్దార్ వనజా రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఎస్ఐ శ్రీధర్ కలిసి మేళాను ప్రారంభించారు. అనంతరం తెలుగు, గణితం, ఇంగ్లీష్, పర్యావరణ అధ్యయనాల్లో ఉపాధ్యాయులు రూపొందించిన చార్టులు, బోధన సాధనాలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యే విధంగా ఈ మేళా దోహదపడుతుందని అధికారులు అభినందించారు. “బోధన అభ్యాసన సామాగ్రి ఉపాధ్యాయులకు దిక్సూచి వంటిది. విద్యార్థులు నిత్యజీవితంలో కూడా వినియోగించుకోగలిగేలా ఉపాధ్యాయులు సృజనాత్మకంగా రూపొందించారు” అని వారు పేర్కొన్నారు.ప్రముఖ నిర్ణయకులుగా పవన్, మొగిలి సత్తయ్య, పద్మజ, రత్నాకర్, హేమలత, రవీందర్, రమేష్ బాబు, సత్తిరెడ్డి తదితరులు వ్యవహరించారు. విజేత పాఠశాలలకు అభినందన సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్, శ్యాంసుందర్, సిఆర్పిలు రాజన్న, జనార్ధన్, శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

### - తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి - మంత్రి జూపల్లి కృష్ణారావు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో కురుస్తున్న నిరంతర భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గత వారం రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, పరివాహక ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షపాతం కారణంగా కడెం, స్వర్ణ, గడ్డన్న వాగు ప్రాజెక్టుల నుండి నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలను ముందుగానే సమాచారం ఇచ్చి రక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు, మత్స్యకారులు, పశువుల కాపరులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని గ్రామాల వారీగా ప్రజలకు హెచ్చరికలు జారీ చేయాలని సూచించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా రహదారులు, వంతెనలు, నివాస గృహాలు దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణమే సర్వే చేసి నివేదికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దెబ్బతిన్న రహదారులు, వంతెనల మరమ్మత్తులను నాణ్యతతో పునర్నిర్మించేలా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే వరదల కారణంగా నీట మునిగిన వరి, మొక్కజొన్న, పత్తి, కూరగాయల పంటలను తక్షణమే సర్వే చేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, క్లోరినేషన్ తప్పనిసరిగా చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అధికారులు తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని ఆదేశించారు. ఫీవర్ సర్వే చేపట్టి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు ప్రత్యేక చికిత్సలు అందించాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి స్పష్టంచేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మండలాల వారీగా, శాఖల వారీగా భారీ వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని ఫోటో ఎగ్జిబిషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండె విట్టల్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కడెం ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి జూపల్లి

### • భారీ వర్షాలపై అప్రమత్తం • బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టును ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరదనీటి ఇన్ఫ్లో, అవుట్‌ఫ్లోపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రాజెక్టు వద్ద ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా ఇప్పటికే 9 కోట్ల రూపాయల నిధులతో మరమ్మతు పనులు పూర్తిచేశామని వెల్లడించారు. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు, గ్రామాల్లో రహదారులు దెబ్బతిన్నాయని, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వరదల కారణంగా పంట పొలాలు, నివాస గృహాలు, రహదారులు నష్టపోయాయని మంత్రి పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన అనంతరం సంబంధిత శాఖలు సర్వే చేసి, నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వానికి నివేదిక పంపుతాయని, అనంతరం బాధితులకు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. వరద నీటిలో కొట్టుకుపోయిన ఒక మత్స్యకారుని కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయని, ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని మంత్రి అన్నారు. కడెం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధిపై దృష్టి పెట్టి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు చేపడతామని వెల్లడించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమాచారం అందించాలని, అవసరమైన సహాయక చర్యలు వెంటనే చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వాగులు, నదులు, ప్రాజెక్టు లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, ఎమ్మెల్సీ దండేవిట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ సీనియర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

### రెండవసారి అధ్యక్షులుగా పడాల లక్ష్మి నారాయణ ఏకగ్రీవం



**ఖానాపూర్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ సీనియర్ ప్రెస్ క్లబ్ ఎన్నికల అధికారులుగా సీనియర్ పాత్రికేయులు కారింగుల వెంకటేశ్వర్లు రాచమల్ల రాజశేఖర్ దాత్రిక లక్ష్మణ్ సమన్వయకర్త మంత్రరాజం దేవేందర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం స్థానిక జెకె ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

గౌరవ అధ్యక్షులుగా రాచమల్ల రాజశేఖర్ (హన్స్ ఇండియా) అధ్యక్షులు రెండవసారి పడాల లక్ష్మీనారాయణ ( జనం సాక్షి) వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపురం నాగరాజు (టీవీ 9) సమన్వయకర్తగా మంత్రరాజం దేవేందర్( ప్రజాజ్యోతి )

ప్రధాన కార్యదర్శిగా కోమటిపల్లి వేణుగోపాల్ (ఆర్‌టివి) కోశాధికారిగా మదిరె శ్రీనివాస్(విశాలాంధ్ర) సహ కోశాధికారిగా అమంద శంకర్ ( సూర్య టౌన్) గౌరవ ముఖ్య సలహాదారుగా కారింగుల వెంకటేశ్వర్లు (లోక్ జాగరణ్) ఉపాధ్యక్షులుగా పల్లెర్ల శ్రీనివాస్ (నమస్తే తెలంగాణ) బండపాటి సంతోష్ (మన తెలంగాణ) అల్వాల శ్రీనివాస్ (ముద్ర) అలీం (మెహెంగై (ఉర్దూ)) తిరుక్కోవేల ప్రవీణ్ (బిఆర్‌కె) ఊరే రాజేశ్వర్ (సూర్య), సంయుక్త కార్యదర్శులుగా చెట్పల్లి రాజు (ఈనాడు గ్రామీణం) దండు సతీష్ (ప్రజాపక్షం) మహమ్మద్ రఫీ (ధబాంగ్సహాపత్)(ఉర్దూ) ద్యావతి గంగాధర్ (జనం న్యూస్) బద్దెనపల్లి గంగాధర్ (జీ టీవీ తెలంగాణ) బుడికే మణికంఠ (ఏబీ న్యూస్) సలహాదారులు లాండేరి రాజారాం (నవ తెలంగాణ) గడ్డి నరేష్ (ఈనాడు), దాత్రిక లక్ష్మణ్ (సాక్షి), తురాభోద్దిన్ (లోక్ జాగరణ), ప్రచార కార్యదర్శులు, పరిమి హరికృష్ణ (మన తెలంగాణ టౌన్), తిరుకోవెల ఫణీంద్ర (జీ టీవీ), కార్యవర్గ సభ్యులుగా గోధురి రాజు (ప్రజా పక్షం రూరల్), గోపాలకృష్ణ గౌడ్ (తెలంగాణ కానుక), నల్ల రంజిత్ (ఆంధ్రప్రభ టౌన్), సుధాకర్ గౌడ్ (ప్రతిపక్షం). సాయి నితిన్ ( ఏ బి న్యూస్ క్రైమ్ రిపోర్టర్) కారింగుల రుత్విక్ ( మెగా 9) లాండేరి శ్రీనివాస్ (ఐ టు టీవీ ) జునేత్ ఖురేషి (న్యూస్ 24) లు ఎన్నిక అయ్యారని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. జజర్నలిస్టుల సమస్యలపై స్పందిస్తా నూతన అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ అధ్యక్షులుగా రెండవసారి ఎన్నుకోవడం పట్ల పాత్రికేయ మిత్రులకు అధ్యక్షులు పడాల లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలిపారు జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సీనియర్ పాత్రికేయుల సూచనలు పాటిస్తామని అన్నారు.

# భారీ వర్షాల కారణంగా నేడు విద్యాసంస్థలకు సెలవు

### - కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 19, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నేడు నిర్మల్ జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. విద్యార్థుల రవాణా, ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా రహదారులు జలమయం కావడం, చెరువులు, ప్రాజెక్టులు నిండిపోవడం, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు ప్రయాణించడం కష్టసాధ్యమని పేర్కొన్నారు. నేడు నిర్మల్ జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు ఒకరోజు సెలవు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132లో సంప్రదించవచ్చని తెలిపారు.

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లితో కలిసి శ్రీరాంసాగర్, కడెం ప్రాజెక్ట్ లను పరిశీలించిన మాజీ ఎంపీ





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 19, (ప్రజాజ్యోతి) :** నిజామాబాదు జిల్లా బాల్కొం డ మండలంలోని (పోచంపా డు) శ్రీరాంసాగర్, నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కడెం ప్రా జెక్ట్ లను మంగళవారం ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపెల్లి కృష్ణారావుతో కలిసి మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయంబాపూరావు పరిశీ లించారు. ప్రాజెక్టు లో నిల్వ ఉ న్న నీటిమట్టం, దిగువన వదిలే నీటి మట్టం వివరాలను స్థానిక అధికారులను అడిగి తెలుసు కున్నారు. భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ప్రజానీకానికి హాని కాకుండా ప్రజా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం వరద ప్రభావిత ప్రాం తాలను పరిశీలించి భాదితుల కు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మం త్రి వెంట సోయం బాపూరావు తో పాటు మాజీ మంత్రి ఇంద్రక రణ్ రెడ్డి, పలువురు పార్టీ నా యకులు తదితరులు ఉన్నారు.

### పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం, జిల్లా అధ్యక్షుడు లింగన్న



**ఖానాపూర్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.సి.లింగన్న చెప్పారు. ఆ సంఘం ఖానాపూర్ యూనిట్ సర్వసభ్య సమావేశం 2025-28 ఎన్నకలు జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జిల్లా సంఘాన్ని రాష్ట్రంలోనే ఉన్నత స్థితిలో ఉంచినట్లు ఆయన తెలిపారు. సభ్యులు ఐకమత్యంగా ఉండి ఉద్యమాల ద్వారా సమస్యల్ని పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. 2025-28 కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు నియమింపబడిన ఎన్నికల అధికారి ఎల్.గంగన్న, సహాయఅధికారి ఎం.రాజేశ్వర్‌లు ఎన్నికలు నిర్వయించగా యూనిట్ అధ్యక్షుడిగా ఏనుగు అశోక్ రెడ్డి, కార్యదర్శిగా చెట్టి సుధాకర్,కోశాధికారిగా సామ లక్ష్మి నారాయణ, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా కారింగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పి.గోపాల్ రావు,మహిళా ఉపాధ్యక్షులుగా పి.సకినా బాయి, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా సి.కిషన్ రావు,జాయింట్ సెక్రటరీ డి.రాజమౌళి, ప్రచార కార్యదర్శి ఎ.బక్కయ్య, జిల్లా కౌన్సిలర్లుగా బి.కాంతారావు, ఆర్.రమేశ్, బి.నర్సింగ్ రావు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిలా యూనిట్ నుండి ప్రతినిధులుగా రాజేశ్వర్, పోతన్న, గడ్డాస్ రమేశ్, కొట్టె శేఖర్ తదితరులు హాజరయ్యారు.

### ఖానాపూర్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**ఖానాపూర్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుక జరుపుకున్నారు కెమెరా పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి ఘన నివాళులర్పించారు సంఘ సభ్యులు ఫోటోగ్రఫీ దినోత్సవంను ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇసారపు నవీన్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస కృష్ణ స్వామి, ఖానాపూర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు గుగ్గిల్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు పెద్ది నర్సయ్య, మాజీ అధ్యక్షులు ఎలిగేటి మల్లేష్ రాజు లవ కుమార్,నవీన్,మహేష్, మణికంఠ సాయి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల కోసం కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలి

### - తెలంగాణాకు కేటాయించిన యూరియాను వెంటనే పంపించాలి

### - పెద్దపల్లి ఎం పి గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 19, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** రైతుల కోసం కేంద్రం తక్షణమే చర్యలు తీసుకుని కేటాయించిన యూరియాను వెంటనే తెలంగాణకు పంపించాలని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ ఇతర ఎంపిలతో కలసి కమిటీ ఛైర్మన్‌ను డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి స్థాయి పార్లమెంటరీ ఫెర్టిలైజర్స్ కమిటీ ఛైర్మన్ క్రిటి ఆజాద్ ను తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు మల్లురవి, గడ్డం వంశీకృష్ణ, చామల కిరణ్, అనిల్ యాదవ్‌లు మంగళవారం న్యూ ఢిల్లీలో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగం తీవ్రమైన యూరియా కొరతతో సతమతమవుతున్నారని, రాష్ట్రానికి కేటాయించాల్సిన హక్కైన యూరియా వాటాను కేంద్రం ఇంకా పూర్తిగా అందించలేదని తెలిపారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుని తనిఖీ చేసిన సిపి

### - యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవు - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., - సిపితో పాటు పాల్గొన్న కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 19, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** యూరియా అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,హెచ్చరించారు . రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాపనపల్లి వద్ద యూరియా ఎరువుల అక్రమ రవాణా నియంత్రణ కోసం అంతర్రాష్ట్ర చెక్ పోస్టును గత కొద్దిరోజులుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఉన్నతాధికారుల సందర్శనలో భాగంగా మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి సందర్శించి అక్కడ విధుల్లో ఉన్నసిబ్బంది అప్రమత్తం గా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ,కలెక్టర్ ఆధ్వర్యంలో వ్యవసాయ, పోలీస్,ఇతర శాఖల అధికారుల తో టాస్కోర్స్ బృందాలను నియమించడం జరిగిందని, అదేవిదంగా జిల్లా సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు 247 సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ తనిఖీ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. చెక్ పోస్ట్ లో పోలీస్ సిబ్బందితో పాటు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సిబ్బంది 24/7 నిరంతరం పగడ్బందీ గా అప్రమత్తంగా ఉంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ నిర్వహిస్తూయూరియా అక్రమ రవాణా చేసేవారిని పట్టుకోవడం జరుగుతుందని, ఈ చెక్ పోస్ట్ వద్ద గత రెండు రోజుల క్రితం యూరియా ను అక్రమంగా రవాణా చేస్తున్న వారిని పట్టుకొని ఓ కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా నిల్వలను అందుబాటులో ఉంచడం జరిగిందని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద కూడా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందో బస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, యూరియా ఎరువులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం వాహనా తనిఖీ సమయం లో వివరాలు నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతోపాటు వాహన తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వుంటూ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయా లని సిబ్బందికి సూచించారు. ఎరువుల నియంత్రణ చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది హెచ్చరించారు. సీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,చెన్నూరు రూరల్ సీఐ బన్సీలాల్, కోటపల్లి ఎస్సై రాజేందర్, ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తగ్గేదే లేదు.. పట్టువదలని విక్రమార్కునిల వర్షం..

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా జ్యోతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడ ద్రోణి వల్ల గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు ఇప్పుడు ఇంకా తగ్గేదే లేదు అంటున్నది. వర్షము పట్టు వదలని విక్రమార్కునిల వర్షం పడుతున్నది. ఈ వర్షం వల్ల వాగులు చెరువులు నిండిపోయి కళకళలాడుతున్నాయి. గత సంవత్సరం కూడా ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. చెరువులన్నీ కూడా అలుగు పారుతున్నాయి. వర్షం వల్ల రోడ్లు అన్నీ కూడా దెబ్బతింటున్నాయి. రైతులు వేసుకున్న పత్తి పంటలుకూడా కాస్త ఈ వర్షాలకు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్య భగవాన్ కోసము ప్రజలు ఎదురుచూస్తున్నారు.




# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి: ఎమ్మెల్యే జిఎంఆర్



దేవరకద్ర ఆగస్టు 19 ప్రజాజ్యోతి రానున్న 48 గంటల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అందుకోసం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కోరారు. ఆయన మంగళవారం వర్షాల పట్ల ప్రజలకు సూచిక ప్రకటించారు. నియోజకవర్గ పరిధిలోని మండలల కు చెందిన గ్రామ అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు అందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించడమైనది. పాత ఇండ్లల్లో ఉండే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించడమైనది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదు, ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ స్తంభాలు ముట్టుకోవద్దు. అత్యవసర పరిస్థితులు నెలకొన్నయెడల తగు సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు తెలపాలని ఆయన కోరారు.

# దేవరకద్రలో వాన దంచుడే.. దంచుడు..

అస్తవ్యస్తంగా రహదారులు..



దేవరకద్ర ఆగస్టు 19 ప్రజాజ్యోతి దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నము భారీ వర్షం కురిసింది. వాన దంచుడే దంచుడు. వర్షం వల్ల రహదారులు పూర్తిగా అస్తవ్యస్తంగా తయారయ్యాయి. కొత్త బస్టాండ్ ఏరియాలో హోటల్ వెనుక భాగం ఉన్న వర్షం నీటితో బురదమైన మారిపోయినది. ఈ వర్షానికి ఎక్కడి వారు అక్కడే ఉండిపోయారు. వర్షం కారణంగా డ్రైనేజ్ కాలవలు పూర్తిగా శుభ్రం అవుతున్నాయి.వాగు కూడా జోరుగా ప్రవహిస్తుంది. వానొచ్చిందంటే వరద వస్తది.. వరద వచ్చిందంటే వాన వస్తది అంటూ పిల్లలు ఇంటి వద్ద ఎంతో హాయిగా పాటలు పాడుతూ ఆడుకుంటున్నారు. రోడ్లపై నడవడానికి కూడా చాలా ఇబ్బందికరంగా ఉన్నది. ఈ వర్షాలకు రోడ్లన్నీ కూడా దెబ్బతినిపోయాయి. దాని వలన వాహనదారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. రహదారులు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు

# దేవరకద్రలో టెక్నాలజీ విప్లవం జీఎంఆర్ కృషికి ఫలితం



దేవరకద్ర ఆగస్టు 19 ప్రజాజ్యోతి దేవరకద్ర నియోజకవర్గం లో టెక్నాలజీ విప్లవము తీసుకొని రావడము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కృషి ఫలితమే అని తెలంగాణ రాష్ట్ర మేదర సంఘం కార్యదర్శి కాంగ్రెస్ నాయకుడు కోన రాజశేఖర్ అన్నారు. ఆయన మంగళవారం ప్రజా జ్యోతితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే మహానేత... ప్రతిబంధకాలను ఛేదించి విజయాన్ని సాధించే అపర చాణక్యుడు. అదే మన దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ఒకప్పటి వెనుకబడిన దేవరకద్ర రూపురేఖలు నేడు కొత్త దిశలో పయనిస్తున్నాయి అని ఆయన అన్నారు.అభివృద్ధి యాత్రలో శూన్యం నుండి శిఖరాల దాకా తీసుకెళ్లిన దార్శనిక నాయకుడు జీఎంఆర్. ప్రజల కలలే తన సంకల్పంగా మార్చుకుని, విద్యార్థుల భవిష్యత్తే తన గమ్యమని నమ్మి జీఎంఆర్ కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.జీఎంఆర్ కృషి ద్వారా తీసుకువచ్చిన ఏటీసీ దేవరకద్రకు అద్భుత బహుమతి ఎమ్మెల్యే అయినా 20 నెలలలో నే అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చిన ఘనత జీఎంఆర్ దే దాంట్లో ఎలాంటి సందేహం లేదని ఆయన అన్నారు. దేవరకద్ర నియోజకవర్గం ఒక కోర్టు భవనాన్ని, కాలేజీని, వంద పడకల హాస్పిటల్ ని ఇలా చెప్పుకుంటూ పోతే మొన్నటికి మొన్న దేశానికి రక్షణ కవచంగా నిలిచిన మిస్సైల్ యూనిట్లలో దేవరకద్ర నియోజకవర్గన్ని భాగస్వామ్యం చేయడం గర్వకారణం జీఎంఆర్ చొరవతో నేడు ఈ నేలపై, ఇప్పుడు మరో మైలురాయి చేరుకుంది. జీఎంఆర్ నిరంతర శ్రమతో ఏటీసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ దేవరకద్రలో స్థాపనకు ప్రభుత్వం ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని కోన రాజశేఖర్ అన్నారు.

**టెక్నాలజీ విప్లవానికి శ్రీకారం**

దేశానికి టెక్నాలజీ పరిచయం చేసినవారు రాజీవ్ గాంధీ అయితే దేవరకద్రకు టెక్నాలజీని తీసుకువచ్చినవారు జీఎంఆర్ అని ప్రాంత ప్రజలు గర్వంగా చెబుతున్నారు. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, యువత భవిష్యత్తుకు ఉపాధి కి కొత్త వెలుగులు నింపే ఇంటి పెద్ద కొడుకు అని స్థానికులు భావిస్తున్నారు అని కోన రాజశేఖర్ కొనియాడారు.

**విద్యకు కొత్త గమ్యం**

ప్రతి పేద పిల్లవాడికి సాంకేతిక విద్య చేరాలన్నది జీఎంఆర్ కల. ప్రతి యువకుడికి ఉపాధి అవకాశాలు లభించాలని ఆయన కృషి ఫలిస్తోంది. టెక్నాలజీ, ఉపాధి, విద్య ఈ మూడింటి సమ్మేళనం దేవరకద్రను అభివృద్ధి కేంద్రముగా మార్చబోతోందని ప్రజలు విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు.

**ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు**

చేస్తా, చూపిస్తా అని చెప్పిన మాటను నిలబెట్టుకున్నవారు చాలా అరుదు. ఆ అరుదైన నాయకత్వం మన జీఎంఆర్ దే" అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ తెలిపారు.

**అలుపెరుగని నాయకుడికి శతకోటి వందనాలు**

ప్రజల కోసం, విద్యార్థుల కోసం, యువత కోసం ఎప్పుడూ అలుపెరగని పోరాటం చేస్తున్న జీఎంఆర్ "అభివృద్ధి ప్రధాత అపర భగీరథుడు"గా నిలిచారని ఆయన అభివర్ణించారు.

**ప్రజల కలలే ఆయన సంకల్పం**

దేవరకద్రలో ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు కల్పించి, ప్రతి యువకుడి కలలకు నూతన ఉత్సాహం జోడిస్తున్న జీఎంఆర్, ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన కొనియాడారు. ప్రజల కలలే జీఎంఆర్ సంకల్పం... ప్రజల భవిష్యత్తే జీఎంఆర్ గమ్యం! జనహృదయాలలో జీఎంఆర్... అభివృద్ధి పథంలో దేవరకద్ర!" అని దేవరకద్ర ప్రజలు ఎప్పుడూ జిఎంఆర్ కి రుణపడి ఉంటారని ఆయన కొనియాడరు.

# ఫోన్ వాడకంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

– శ్రీరామ్ ఆర్య




నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 19 ప్రజా జ్యోతి రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు మంగళవారం చైల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ ఫర్ చిల్డ్రన్ స్కీం పై అవగాహన కల్పించేందుకు లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ యూనిట్ ఆధ్వర్యంలో జెడ్పి హెచ్ఎస్ తెలకపల్లి లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరామ్ ఆర్య డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ టిఫిన్స్ కౌన్సిల్ హాజరై మాట్లాడుతూ బాలబాలికలు తప్పనిసరిగా పాఠశాలలో చదువుకోవాలని బాల బాలికలు ఫోన్ వాడకంలో అప్రమత్తంగా ఉండాలని,ఫోన్లో వచ్చిన మెసేజ్ లను,వీడియోలను ప్రతిదానిని ఇతరులకు ఫార్వర్డ్ చేయడం గానీ వాటికి తిరిగి రిప్లై ఇవ్వడంగాని చేయరాదన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా దూరంగా ఉండాలని, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత స్థితిని పొందాలని అన్నారు. ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులకు ఫోక్సో చట్టం అడ్డుకట్ట వేస్తుందని అమ్మాయిలు అందరూ తమకు ఏ విధమైన సమస్యలు ఉన్న షీ టీం కు గాని చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098కు గాని సమాచారం ఇవ్వాలని,ఉచిత న్యాయ సహాయం కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ రావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ




దేవరకద్ర ఆగస్టు 19 ప్రజాజ్యోతి మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలను మంగళవారము జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అలాగే విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు. ఆయన మధ్యాహ్నభోజన పథకాన్ని కూడా ఆయన తనిఖీచేశారు. తదుపరి తరగతి గదిలో విద్యార్థులను కొన్ని ప్రశ్న లు అడగగా విద్యార్థులు సమాధానం చెప్పారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపల్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ అంతమే పీఆర్‌టీయు టీయస్ లక్ష్యం

– దొడ్ల సత్యనారాయణ రెడ్డి



నాగర్ కర్నూల్ (టౌన్) ఆగస్ట్ 19 ప్రజా జ్యోతి సిపిఎస్ అంతమే లక్ష్యంగా పి.ఆర్.టియు టీయస్ సంఘం పని చేస్తుందని జిల్లా ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ దొడ్ల సత్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు భావండ్ల వెంకటేష్,ఉద్యోగ జేఏసీ జిల్లా సెక్రెటరీ జనరల్ పి.రాజశేఖర్ రావులు హాజరై మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ,ఉద్యోగస్థులకు ఆశనిపాతంగా మారి నటువంటిటువంటి కంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం ను సమూలంగా రూపుమాపడానికి తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద ఉపాధ్యాయ సంఘమైన పి.ఆర్.టి.యు టీఎస్ పూనుకుందని, అందులో భాగంగానే రాష్ట్రసంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 01 న హైదరాబాదులోని ధర్నా చౌక్లో తలపెట్టిన మహాధర్నా కు సంబంధించిన మహాధర్నా పోస్టర్ ను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ను అంతం చేసి ఓ.పి.ఎస్ ను తీసుకొచ్చే బాధ్యత పి.ఆర్.టియు సంఘం తీసుకుందని ఈ మహా ధర్నాను విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు తరలివచ్చి మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ రెడ్డి,తుమ్మల సురేందర్ రెడ్డి,సభావత్ బిచ్చ-నాయక్,రామచంద్రరావు,అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర,జిల్లా,మండల బాధ్యులు,కార్యకర్తలు, సంఘ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

– జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



దామరగిద్ద ఆగస్టు 19(ప్రజాజ్యోతి): దామరగిద్ద మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేశారు. కేంద్రంలో ఏ ఏ ఎరువుల ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేసి ఇంత వరకు ఎన్ని బస్తాల యూరియా విక్రయించారని చూశారు. రోజూ వారీగా ఎంత యూరియా విక్రయించారో రిజిస్టర్ లో తప్పనిసరిగా రాయాలని దుకాణ యజమానికి సూచించారు. గోదాంలో నిల్వ ఉంచిన 336 యూరియా బస్తాలను ఆమె పరిశీలించారు. పాస్ బుక్ లను చూసి రైతులకు యూరియా ఇవ్వాలన్నారు. జిల్లాలో యూరియా కొరత లేదని అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. యూరియా పక్క దారి పట్టకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ ను ఆమె ఆదేశించారు.



# దేవుని ఆవుకు చికిత్స చేయించండి

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజాజ్యోతి దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయానికి సంబంధించి ఒక ఆవుకు మంగళవారము గాయమైనది. దానికి చికిత్సలు చేయించాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు. ఈ ఆవుకు బలమైన గాయం కావడంతో కనీసము చికిత్స చేయించే వారే కరవయ్యారని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు పాలక మండలిసభ్యులు చొరవ తీసుకొని గాయపడిన ఆవుకు చికిత్సలు చేయించాలని ప్రజలు భక్తులు ముక్తకంఠంతో కొరుతున్నారు.



# దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

– డీఈవో ప్రవీణ్ కుమార్

దేవరకద్ర ఆగస్టు 19 ప్రజా జ్యోతి దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా ఉపకరణాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని అందుకోసమే ఈ శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా డీఈవో ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్సి భవనంలో మంగళవారం భారత కృత్రిమ అవయవాల తయారీ కంపెనీ వారి ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ సమగ్ర శిక్ష మరియు పాఠశాల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ఉపకరణాల గుర్తింపు మరియు నిర్ధారణ శిబిరాన్ని దేవరకద్ర మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, హాజరై ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు అవసరమైన ఉపకారణాలను అందించడానికి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన వినికిడి యంత్రాలు వీల్ చైర్స్ ట్రైస్ రెంలేటర్సు సిపి చర్చ్ బ్రైలీ కిడ్స్ క్రష్ క్యాలిపర్స్ కృత్రిమ మరియు కృత్రిమ అవయవాలు అవసరమైన వారిని గుర్తించి అతి త్వరలోనే వారికి అందించేలా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల యొక్క తల్లిదండ్రులు ఈ పిల్లలను భారంగా భావించకుండా సాధారణ పిల్లల వలె వీరు కూడా చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు ప్రత్యేక అవసరాలు పిల్లల్లో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి సాధారణ పిల్లల వారే చదువుకునేందుకు ప్రభుత్వం భవిత సెంటర్ల సెంటర్ల నిర్వహణ చేస్తుందని ఇలాంటి పిల్లలు భవిత సెంటర్లు అందించే ఫిజియోథెరపీ సేవలు స్పీచ్ థెరపీ సేవలు అవసరమైన ఉపకారణాలు ప్రభుత్వం అందించే ట్రాన్స్పోర్ట్ ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ ఎస్కార్ట్ అలవెసులు స్థాయి పాయింట్స్ స్కాలర్షిప్స్ మొదలైనవి అందించి వారిని ప్రోత్సహిస్తుందని ఆయన తెలిపారు. ఇతర ఏ అవసరాలు ఉన్న అధికారుల దృష్టికి తెస్తే ఖచ్చితంగా వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. వైకల్యం శారీరానికి కానీ మనసుకు కాదని ప్రోత్సహిస్తే సాధారణ పిల్లల వలె చదువుకొని ప్రయోజకులు అవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ బాలు యాదవ్ బైకాని దేవరకద్ర ఎంఈఓ బలరాం, కౌకుంట్ల ఎంఈఓ మంజులత, జిల్లా అధికారులు సుధాకర్ రెడ్డి,అలిన్ టీం మెంబర్లు ప్రత్యేక స్పెషల్ టీచర్స్ ఐఆర్పిలు సి ఆర్ పి లు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం



నాగర్ కర్నూల్: టౌన్ : ఆగస్ట్ 19 ప్రజా జ్యోతి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఫోటోగ్రఫి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షులు కొప్పుల రమేష్,జిల్లా అధ్యక్షులు రాజు, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి యత్తపు శివ, కోశాధికారి సలాం, గంధం ప్రసాద్, సుధాకర్ రెడ్డి, రఘు, అజయ్, వీరేందర్, బూసిపాగ శ్రీనివాసులు, రంజిత్,నాగరాజు హాజరై ఫోటోగ్రఫి వేడుకను శోభాయమానంగా మార్చారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగంలో చేస్తున్న సేవలు,సాంకేతిక మార్పులపై సభ్యులు మాట్లాడుతూ పరిశ్రమలో ఎదురవుతున్న సవాళ్లు,అవకాశాలపై విశ్లేషణ చేసి ఫోటోగ్రఫీ ఒక కళతో పాటు సమాజాన్ని ప్రతిబింబించే శక్తిగా మారిందని పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి అందుకున్న ఫోటో గ్రాఫర్ రమేష్






**ఆత్మకూరు, ఆగష్టు 19 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఐ అండ్ పిఆర్ శాఖ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో కుడుతాల రమేష్ కు ద్వితీయ బహుమతి ప్రకటించింది. ఈ బహుమతిని మంగళవారం హైదరాబాద్‌లోని గ్రీన్ ల్యాండ్స్ హోటల్‌లో రాష్ట్ర రెవిన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సీహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, సీఎం సిపిఆర్ఓ మల్సూర్ చేతుల మీదుగా కుడుతల రమేష్ అవార్డును అందుకున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం





**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కేంద్రంలోని ఫోటోగ్రాఫర్లను 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఈ అదునాతన కాలంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఫోటోగ్రఫీ వృత్తిలో రాణిస్తున్న ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ క్లబ్ తరఫున ఫోటో గ్రాఫర్లను సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మమ్మల్ని సన్మానించడం సంతోషంగా ఉందని ములుగు లయన్స్ క్లబ్ వారు అవసరార్థులను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందని వారికి ధన్యవాదాలు తెలిపారు. బాస్ స్టూడియో యజమాని లయన్ మాట్ల బద్రి ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్,పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి లయన్ చంచు రమేష్,లయన్ సాని కొమ్మ రవీందర్ రెడ్డి,లయన్ మాట్ల బద్రి, ఫోటోగ్రాఫర్స్ కుసుమ రాజు,కందుల రవీందర్,జక్కుల సదానందం, అజ్మీర వెంకట్, సమ్మయ్య,మాట్ల సంపత్, ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**రాయపర్తి ఆగస్టు 19 ప్రజాజ్యోతి :** యూరియా సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. మంగళవారం రాయపర్తి మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల, ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపులను జిల్ల కలెక్టర్ డాక్టర్ సత్య శారద వ్యవసాయ అధికా రులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లోని యూరియా, ఇతర ఎరు వులు నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా సరఫరా సక్రమంగా జగేటట్లు చూడాలన్నారు. వ్యవసాయ సహకార సంఘం వారు వారి సొసైటీల ఎదుట ఎక్కువ జనం ఉండకుండా ఒక ఊరికి ఏ రోజు ఇస్తారో ముందుగానే ప్రకటిస్తూ టోకెన్లు అందజేసి యూరియా పంపిణీ చేయాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు స్వయంగా కలెక్టర్ సత్య శారద యూరియా బస్తాలను అందజేశారు. మన జిల్లా రైతులకు మాత్రమే యూరియా అందేటట్లు, యూరియా పక్క జిల్లాకు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు పాస్ పుస్తకం చూసి ఎవరికి ఎంత యూరియా కావాలో అంత తగు మోతాదులోనే ఇవ్వాలన్నారు. యూరియా బస్తాలను పక్కదారి పట్టించి కృత్తిమ కొరత సృష్టిస్తూ వ్యక్తులచే అమ్మిస్తున్నారని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వ్యవసాయ అధికారులు అనునిత్యం పర్యవేక్షింస్తూ, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా కొరత లేదని తగినంతగా అందుబాటులో ఉందని, అవసరం మేరకు ప్రతి రైతుకు యూరియా అందిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రైవేట్ షాపుల వద్ద అధికారుల ఉండి యూరియా పంపిణీ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సబ్సిడీ యూరియా ఎక్కడ పక్కదోవ పట్టకుండా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా రైతులకు నానో యూనియన్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని, నానో యూరియా ధర తక్కువ ఉండడంతో పాటు 45 కిలోల యూరియా బస్తాకు సమానంగా 500 మిల్లీలీటర్ల నానో యూరియా సరిపోతుందని అన్నారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ చేసిన కలెక్టర్ :** రాయపర్తి మండల కేంద్రం, పే పెరికవేడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్వయంగా నిర్వహించారు. ఎంపీడీవో ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలో నుండి కొందరి లబ్ధిదారుల వద్దకు కలెక్టర్ నేరుగా వెళ్లి లబ్దిదారులతో ముఖాముఖి నిర్వహించి అద్దె ఇంట్లో ఉంటున్నారా, తదితర అరత వివరాలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేసుకోవాలని సూచించారు. సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్ రాయపర్తి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోర రక్ష ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహంలో ఇంటర్మీడియట్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్న విద్యార్థులచే కలెక్టర్ రక్త పరీక్షలు చేయించారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పరిసరాలు, వంట గదులు, నిలువ చేసే ఆహార పదార్థాలు, కూరగాయలు పళ్ళను పరిశీలించారు. తాజా నాణ్యమైన కూరగాయలు పళ్లు నిత్యము అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. హాస్టల్ ఆవరణతో పాటు వంట గదులు కచ్చితంగా శుభ్రంగా ఉంచాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు అందిస్తున్న భోజనం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, గృహ నిర్మాణాల శాఖ పిడి గణపతి శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్‌లో పారిశ్రామిక విప్లవంపై అతిథి ఉపన్యాసం

**హసన్ పర్తి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)లో "నాలుగో పారిశ్రామిక విప్లవంలో ఇంజనీరింగ్ విద్య" అనే అంశంపై మంగళవారం ఆహ్వానిత ఉపన్యాసం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఢిల్లీ శాస్త్ర సాంకేతిక శాఖ మాజీ శాస్త్రవేత్త, ప్రస్తుత ఐఐఎస్ఈఆర్ మొహాలి ఆహ్వానిత ఆచార్యుడు డాక్టర్ టి.వి. వెంకటేశ్వరన్ మాట్లాడుతూ.. "ఇంజనీరింగ్ విద్య ద్వారా విద్యార్థి సమాజం ఆవిష్కరణల విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లి, సమానత్వం కలిగిన దేశ నిర్మాణానికి తోడ్పడాలి" అని ఆకాంక్షించారు. 1800 నుండి 2000 దాకా పరిశ్రమల్లో జరిగిన విప్లవాలను వివరిస్తూ, ఎల్లోరా గుహలు, రాతి దేవాలయాలు, మఠాలను ఉదాహరణగా తీసుకుని భారతదేశ చరిత్రలోని సాంస్కృతిక, మతసామరస్య సౌందర్యాన్ని వివరించారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్, ఆటోమేషన్ రంగాల్లో జరుగుతున్న పురోగతితో వస్తువులు, సేవలు తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులోకి రానున్న "సమృద్ధి యుగం" త్వరలోనే రానుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి కిట్స్ చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వి.సతీష్‌కుమార్ హాజరై సిఎస్ఎం విభాగాన్ని అభినందించారు. సంస్థ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి, అకడమిక్ డీన్ ప్రొఫెసర్ కె.వేణుమాధవ్ మాట్లాడుతూ.. "విద్యార్థులను పరిశ్రమలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు అవసరం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్ రెడ్డి, విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్. నరసింహారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు శ్రీజని, జ్ఞానదీప్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 350 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ముగిసిన కృత్యమేళా ప్రదర్శన

**రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన మండల అభివృద్ధి అధికారి ఎన్ విజయ్ కుమార్**





**ఎల్కతుర్తి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం మండల స్థాయి కృత్యమేళా ప్రదర్శనను నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి ఎన్. విజయ్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ మేళాకు మండల పరిధిలోని అన్ని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తయారు చేసిన వివిధ రకాల బోధానోపకరణాలను కృత్యమేళాలో ప్రదర్శించారు. మేళాను మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ తో పాటుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దుర్గ భవాని,ఎల్ మనోహర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై మేళాను తిలకించారు. అనంతరం ఎంపిడివో మాట్లాడుతూ బోధనను సులభతరం చేసే విధంగా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధించడానికి కృత్యాధార బోధన తోడ్పడుతుందని అన్నారు.

కృత్య నమూనాలు ప్రదర్శించడానికి ఈ టి ఎల్ ఎం మేళా నిర్వహణ దోహద పడతాయని అన్నారు. ఎంఇవో మాట్లాడుతూ మండలస్థాయి మేళా లో ప్రదర్శించిన ఉత్తమమైన పది నమూనాలను ఎంపిక చేసి జిల్లాస్థాయి టి,ఎల్,ఎం మేళాకు పంపించడం జరుగుతుందని తెలిపారు. కృత్యా నమూనాలు ఎంపికకు న్యాయ నిర్ణీతలుగా శ్రీనివాస్ రెడ్డి కుమారస్వామి వాణి వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్‌పిలు రాజు రవి కుమార్ సుమన్ ఎంఆర్‌సి సిబ్బంది సురేష్ నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల,మేకల సహకార సంఘంలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి

- (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గడిచిపోయాయి
- బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మస్తుర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ బిజెపి మండల అధ్యక్షులు మాట్లాడుతూ. గొల్ల కురుమలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్లకురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల కొనుగోలుకు నగదు బదిలీ చేస్తామని హామీని ఇచ్చారని,సొసైటీ సభ్యులు ప్రమాదవశాత్తు చనిపోతే ఆరు లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హామీలు ఇచ్చి 20 నెలలు గడుస్తున్నప్పటికీ, ప్రభుత్వంలో ఏ ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని గ్రామాలలో గొర్రెలు,మేకల పెంపకం దార్ల సహకార సంఘాల (సొసైటీల) ఎన్నికలు గడువు దాటిపోయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. దానివలన గ్రామ సొసైటీలు కుంటుపడుతున్నాయని, వెంటనే గ్రామ సొసైటీ ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.గతంలో ఉన్న సభ్యత్వాలు కాకుండా నూతనంగా సభ్యత్వాల సేకరణ కూడా చేయాలని తద్వారా గొర్ల కాపరుల సహకార సంఘాలు అభివృద్ధి చేస్తేనే గ్రామాలలో పశు సంపద పెరిగే అవకాశం ఉందని,జీవాలకు సరిపోను నట్టల మందులు, ఇతర వ్యాక్సిన్లకు సరిపోను నిధులు కేటాయించాలని వారు అన్నారు.గొర్రెల పెంపకం దారులకు ఇచ్చిన జీవోలను గ్రామస్థాయిలో అమలయేటట్టుగా చూడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించి పై సమస్యలన్నిటిని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. గొర్ల కాపరులు అంటే చిన్న చూపులు చూడకుండా వారికి తగు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రానున్న రోజులలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా గొర్రె కాపరులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని. కేవలం వాళ్ళ రాజకీయ అవసరాల కోసం ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి పక్కకు తప్పుకోకుండా ఇచ్చిన హామీలను నెరవేర్చి గొర్ల కాపరులు ఆదుకోవాలని ఈ మీడియా సమావేశంలో డిమాండ్ చేయడం జరుగుతుంది

# ఈనెల 28న వరదన్నపేటలో నిర్వహించే పెన్షన్లను పెంపు సదస్సును విజయవంతం చేయాలి

- మాసాని గోపాల్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి పీ
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి
- కొత్తూరు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక




**రాయపర్తి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి :** వరంగలు జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో ఈనెల 28వ తారీకు వర్దన్నపేట నాలుగు మండలాల వృద్ధులు వితంతువులు వికలాంగుల పెన్షన్లను పెంచుట కొరకు సదస్సును విజయవంతం చేయాలి అని మాసాని గోపాల్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మంగళవారం కొత్తూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని వేయడం జరిగింది. మరియు గ్రామ పంచాయతీ ఆవరణలో వృద్ధులు వితంతువులు వికలాంగుల ముఖ్య సమావేశానికి వసిపాక కుమార్ అధ్యక్షతన మండల ఇన్చార్జి మాసాని గోపాల్ మాదిగ జిల్లా ధర్మయ్య మాదిగలు పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పెన్షన్ దారుల పెన్షన్ను 2000 నుండి 4,000 వరకు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు నరాలు చచ్చుబడిన మంచానికే పరిమితమైన వికలాంగులకు నెలకు 15000 చొప్పున చెల్లించాలని, అదేవిధంగా మీరు అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఈ 20 నెలల బకాయిలు కూడా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ నెలలో జరగబోయే 28వ తారీకు వర్దన్నపేట కేంద్రంలో వృద్ధులు వితంతుల వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిస్తున్నాం. ఇందులో పాల్గొన్నవారు కొత్తూరు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కందికట్ల రాంబాబు మాదిగను ఎన్నుకోవడం జరిగింది కందికట్ల శ్రీనివాస్ మాదిగ కందికట్ల హరిబాబు మాదిగ కందికట్ల దిలీప్ మాదిగ కందికట్ల రమేష్ మాదిగ నాగన్న మాదిగ కొమ్మాల మాదిగ చిన్నపల్లి రమేష్ మాదిగ కొత్తూరు గ్రామ వికలాంగుల అధ్యక్షుడు గాదె రామన్న రజక వృద్ధుల గ్రామ అధ్యక్షుడు ధర్మ చారి వితంతువుల గ్రామ అధ్యక్షురాలు మాదపద్మ యాదవ్ నాల్లం రామస్వామి బుచ్చయ్య గారు గట్టయ్య కొమరమ్మ లచ్చమ్మ బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ సొంత మండలంలో మేగా రక్తదాన శిబిరం..

– భారీ ఎత్తున రక్తదానం చేసిన యువత కొండా అభిమానులు నాయకులు

– మంత్రి కొండా సురేఖ పుట్టినరోజున సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ద్వారా యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది – కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రడం భరత్






**సంగెం(గీసుగొండ), ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పుట్టినరోజు సందర్భంగా,పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలంలో అంగరంగా వైభవంగా బర్త్ డే వేడుకలు నిర్వహించారు.అనంతరం ఎస్ ఎస్ గార్డెన్లో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రడం భరత్ ఆధ్వర్యంలో రక్తదానము నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సేవా దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ, సమాజానికి సేవ చేయాలనే సంకల్పాన్ని యువతలో నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రడం భరత్ తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా రక్తదానం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా మంత్రి కొండా సురేఖ పుట్టినరోజును సేవా కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం ద్వారా, యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషిస్తుందని రడం భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టస్వామీ, శ్రీనివాస్ యాదవ్, అల్లేపు శ్యామ్, చెవ్వ మొగిలి, లక్మరెడ్డి, బొమ్మల కట్టయ్య, ఎల్లయ్య, గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కొండా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**– ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం నూనె క్యాన్ అందజేత**





**రాయపర్తి ఆగస్టు 19 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అయిన చెన్నబోయిన నర్సయ్య, ఎండీ హుస్సేన్ బీ, ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యానును సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిదులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఎండీ యకూబ్ స్థానిక నాయకులు అయిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ శ్రీనివాస్, చెన్నబోయిన యాకయ్య, ఎండీ ఖలీల్, మొర్రి రాజేందర్, పిట్టల అన్వేస్ తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

**– జిల్లా కలెక్టర్ సత్య శారద**





**రాయపర్తి, ఆగస్టు 19, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపర్తిలో గత వారం రోజులుగా విద్యార్థులకు నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంగళవారం వరంగల్ జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, తాసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సందర్శన చేయడం జరిగింది.

విద్యార్థులతో కలిసి సమస్యలపై మాట్లాడడం జరిగింది, విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగింది. పాఠశాల/ కళాశాల ప్రిన్సిపల్ కి, ఉపాధ్యాయ బృందానికి తగు సలహాలు సూచనలు ఇచ్చి, పాఠశాలలో చేస్తున్న కార్యక్రమాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కిషన్ కళాశాల ప్రిన్సిపాల్ సరిత,ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు

## గర్జించే గళం.. గరిబోళ్ల బలం.. కొండ సురేఖ

**– ఘనంగా మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలు.. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొండా అభిమానులు**





**సంగెం,ఆగస్టు19(ప్రజాజ్యోతి) :** ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల కొంగు బంగారమై నిత్యం మాజీ ఎమ్మెల్సీ కొండా మురలీధర్ రావు..అడుగు జాడల్లో నడుస్తు మరో కరుణమయిగా అనునిత్యం తమను నమ్ముకున్న ప్రజల కష్ట సుఖాలలో నేనున్నానంటు మనో ధైర్యాన్ని,బరోసాను కలిపిస్తు ముందుకు సాగుతున్న ఓరుగల్లు ఆడబిడ్డ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో కొండ అనుచరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కడిదెలా కట్టస్వామీ యాదవ్,కడారి శ్రీనివాస్ యాదవ్, చెవ్వ మొగిలి యాదవ్, మందాటి లక్ష్మారెడ్డి,అల్లేపు శ్యామ్, మెట్టుపల్లి ఏలీయా, గుండేటి ఎల్లయ్య, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంప్



**టేకుమట్ల ఆగస్టు 19 ప్రజాజ్యోతి :** మండలంలోని వెలిశాల గ్రామం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి ఆదేశానుసారం కేజీబీవీ టేకుమట్ల పాఠశాలలో ఉచిత మెడికల్ క్యాంపు డాక్టర్ మధురిమ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు.

అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలనిసూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న,హెల్త్ సూపర్వైజర్ విజయ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, సునీత, కేజీబీవీ ఏఎన్ఎం రజిత, పాఠశాల ఉపాధ్యాయులు పిఈటీ అనిత, మమత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం కు ఏసీ బహుకరణ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 19(ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ ఆఫీస్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం కు సూర్యాపేట కు చెందిన నిర్వాన్ ఇండస్ట్రీ సబ్బుల కంపెనీ నిర్వాహకులు వై.ఎల్.ఎన్.గౌడ్



మంగళవారం ఏ.సి. బహుకరించారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన ఏసీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు ఎంతో పురాతనమైన ఆంజనేయస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా నిలుస్తుంది అన్నారు.ప్రతి ఒక్కరు తాము సంపాదించిన వాటిలో కొంతమేర దానధర్మాలు చేయాలని తెలిపారు.ఏసీ బహుకరించిన వై ఎల్ ఎన్ గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మంది రక్షకులు దరూరి రామానుజ చార్యులు,ధరూరి శ్రీధరాచార్యులు మాజీ కౌన్సిలర్లు కక్కిరేని శ్రీనివాస్,గండు రమేష్,బాలుగౌడ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి సహస్రను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నిడమనూరు,ఆగష్టు19(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన నిడమనూరు సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి టి. స్వప్న కుమార్తె చిన్నారి





సహస్ర మొదటి పుట్టినరోజు వేడుకల్లో నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ, నిడమనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంకెన చిన్న కోటిరెడ్డి పాల్గొని చిన్నారిని ... ఆశీర్వదించి చిన్నారి సహస్ర మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు.ఆయన వెంట ఏజిపి ఉన్నం చిన్న వీరయ్య,మిర్యాలగూడ ఏజిపి గోదాల వెంకట్ రెడ్డి,మిర్యాలగూడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మాజీ ఏజీపిలు ఉన్నం సత్యనారాయణ,పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, సీనియర్ న్యాయవాదులుముప్ప అరుణ్ కుమార్,రఘు రామారావు,బి.చంద్ర శేఖర్ రెడ్డి,వై. చంద్ర శేఖర్ రెడ్డి,బి.ఎస్.ఎన్ రాజు,బొల్లం శ్రీనివాస్ యాదవ్,వెంకన్న నాయక్, అబ్దుల్ హాలీం, కె.శ్రీనివాస్ రెడ్డి,రాము,మేఘా రెడ్డి,కోటేశ్వర్ రెడ్డి,నాగరాజు యాదవ్,మాయకోటి వినోద్,గజ్జెల జనార్దన్ రెడ్డి, ఆంగోతు భగవాన్ నాయక్, చెన్ను సుందర్ రెడ్డి,బైరం రవి (జార్జి రవి),నడ్డి బాలరాజు యాదవ్,మహిళ న్యాయవాదులు,ఆంగోతు లలిత,కత్తి స్వర్ణలత,కత్తి వాణి,దుగ్గేపల్లి రవి, మట్టయ్య,మరియు,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు తప్పనిసరి

### -ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):- గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన policeportal.tspolice.gov.in పోర్టల్ లో మునగాల మండల వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తి చేసుకోవాలని,ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకోని నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం



ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు.నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజేలు పెట్టొద్దని చెప్పారు.పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు

మునగాల, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):



సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నా,యూరియా కొరతతో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు పోనుగోటి రంగా విమర్శించారు.మంగళవారం మునగాల మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. సొసైటీల్లో ఒక బస్తా యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, డీలర్లు యూరియా పై అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే అధికారులు సొసైటీల్లో రైతులకు సరిపడా యూరియాను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

### వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో పర్యటించారు. గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏ ఆర్ నగర్ లో పర్యటించారు. అయితే ఈ సంవత్సరం ఏ ఆర్ నగర్ నుండి ఇలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు. ప్రజలు పాటిస్తున్న వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను గమనించారు. వార్డు లో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉండడం, పరిశుభ్రత లోపించడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఓపెన్ డ్రైనేజీ సిస్టం మూసి వేయాలని మున్సిపల్



కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వాటికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. వార్డులో నిర్వహిస్తున్న జ్వర సర్వే సందర్భంగా మలేరియా సిబ్బందితో మాట్లాడారు. ఇప్పటివరకు నమోదైన జ్వర కేసులు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వచ్చారా.....? రక్తం నమూనాలు తీసుకున్నారా.....? అని ఇంటి యజమానుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల వంటివి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని, తాజా ఆహారాన్ని తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆమె వార్డు ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న



మందులు, నమోదైన హై రిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లైన్ వాడ వార్డులో జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ మరో పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అవసరం ఉంటుందని, అందువల్ల ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇంతియాజ్, మలేరియా సిబ్బంది, ఉన్నారు.

# షీ టీమ్ బృందాలతో మహిళలకు రక్షణ

కోదాడ టౌన్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ, ఐపిఎస్ ఆదేశాల మేరకు, కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో, కోదాడ సబ్ డివిజన్ షి టీమ్ అధికారి మల్లేష్, ఎస్ ఐ సూచనలతో కోదాడ పట్టణంలో గల పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి కోదాడ షి టీమ్ హెడ్ కానిస్టేబుల్ కవిత మాట్లాడుతూ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా ప్రస్తుతం సమాజంలో ఉన్న పరిస్థితుల





గురించి, బెట్టింగ్ యాప్ లు, ఆన్లైన్ గేమింగ్ యాప్ ల మాయలో పడి తమ భవిష్యత్తు ను పాడు చేసుకోవద్దని సూచించడం జరిగింది. లోన్ యాప్ ల ఉచ్చు లో పడి తమ ప్రాణాలు తీసుకోవద్దని కోరినారు. యువత గంజాయి మత్తులో పడి, దానికి బానిస అయి తమ ప్రాణాలను సైతం కోల్పోతున్నారని తెలియజేశారు. మేసేజ్ ల రూపంలో గాని, అసభ్యకరమైన పదజాలంతో దూషించడం గానీ, ఫోన్ లు చేసి గాని, మహిళల ఆత్మ గౌరవానికి ఇబ్బంది కలిగించే ఎటువంటి చర్యలకు పాల్పడిన కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించడం జరిగింది. షి టీమ్ గురించి, సైబర్ నేరాల గురించి, షి టీమ్ ను సంప్రదించడం ఎలా అనే విషయం గురించి, అత్యవసర సమయాల్లో చేయవలసిన 100 డయల్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ,ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు డి .మార్కండేయ , ఉపాధ్యాయులు బడుగుల సైదులు , ఉపాధ్యాయురాలు పద్మావతి, షి టీమ్ మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ నాగేంద్ర బాబు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహం ధ్వసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నాగారం, ఆగస్టు 19, ప్రజాజ్యోతి: దెబ్బకు దెబ్బ పరిష్కారం కాదని,ఒక చెంప మీద కొడితే ఇంకొక చెంప చూపించాలని శాంతి యుత మార్గం లో బ్రిటిష్ వారిని దేశం నుండి వెళ్లగొట్టిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని,అలాంటి మహనీయుడు విగ్రహం ధ్వసం చేయడం సరైన మార్గం కాదని నాగారం మండలం ఆర్యవైశ్య సంఘం



అధ్యక్షులు మంచినీళ్ల మహేందర్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు.నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి లో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ను కొంత మంది సంఘ విద్రోహ శక్తులు ధ్వంసం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ప్రపంచం మొత్తం కీర్తిస్తున్న మహనీయుడు మహాత్మా గాంధీ అని, విగ్రహం ధ్వంసం చేసిన వారిని గుర్తించి, చట్టపరం గా చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## సబ్సిడీ యూరియాను నిలువ చేస్తే కఠిన చర్యలు

### చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి ): రైతులు వ్యవసాయానికి ఉపయోగించే సబ్సిడీ యూరియాను నిలువలు చేసి కృత్రిమ కొరతను సృష్టిస్తే వ్యాపారులపై కఠిన



చర్యలు తీసుకోవడమే కాకుండా లైసెన్సులను కూడా రద్దు చేయడం జరుగుతుందని చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. పరిశ్రమలు సబ్సిడీ యూరియాను ఇతర పరిశ్రమలకు తరలించే చర్యలను అరికట్టడం కోసం ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, పరిశ్రమ విభాగంతో కలిపి ఏర్పాటు చేసిన జాయింట్ యాక్షన్ కమిటీ మంగళవారం చౌటుప్పల్ మండలంలోని మా అగ్రి సైన్స్, భారత్ పెస్ట్ కెమ్, ఎస్ అగ్రికేర్, పటిదార్ ఇండస్ట్రీస్ తదితర పురుగు మందులు, ఎరువుల తయారీ పరిశ్రమలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సబ్సిడీ యూరియా నిల్వలను, రికార్డులను పరిశీలించారు. ఎవరైనా అక్రమంగా నిల్వలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం రైతులకు సరిపడే యూరియా నిలువలు ఉన్నాయని అధికారులు తెలిపారు. జాయింట్ యాక్షన్ కమిటీ చేసిన ఈ తనిఖీలలో ఎస్సై అజయ్ భార్గవ్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ వ్యవసాయాధికారి రాజేష్ చైతన్య, పరిశ్రమల విభాగం సీనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాల్సిన అవసరం ఉంది

### అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలి

### జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్

నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): మానవాళికి మేలు చేసే మొక్కలను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందని



జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలో సామాజిక కార్యకర్త సురేష్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు. ఇటీవలి కాలంలో మొక్కలను నాటకపోవడం, అడవులను నాశనం చేయడం తదితర కారణాల వల్ల వాతావరణ అసమతుల్యం ఏర్పడుతుందని, ఇది భవిష్యత్తులో వాతావరణ సమతుల్యానికి అడ్డంకిగా మారుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ డి ఓ కార్యాలయంలో మొక్కలు నాటడం, ప్రత్యేకించి కార్యాలయ ఆవరణ మొత్తం మొక్కలు నాటేందుకు పూనుకోవడం పట్ల ఆయన ఆర్ డి ఓ అశోక్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇలాగే అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని అన్నారు. ఆర్డీఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ తమ కార్యాలయంలో మొక్కల పెంపకం తో పాటు, వాన నీటి సంరక్షణకు నీటి నిలువ కట్టడాలను ప్రోత్సహిస్తున్నామని, ఇందులో భాగంగా సోక్ ఫిట్ ను తవ్వడం జరిగిందని, దీనివల్ల వాననీరు భూమిలో ఇంకిపోయి



భూగర్భ జలాలు పెరిగేందుకు ఆస్కారం ఉందని, కార్యాలయ ఆవరణ మొత్తం పూలు, పండ్లను ఇచ్చే మొక్కలని నాటేందుకు నిశ్చయించడం జరిగిందని, దీని వలన చుట్టుపక్కల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. సామాజిక కార్యకర్త సురేష్ గుప్త తదితరులు ఉన్నారు.

# ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలి

### ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఆగస్టు 19(ప్రజాజ్యోతి ప్రతినిధి): అవసరమున్నచోటనే యూరియాను



ఇవ్వాలని, అనవసరమైన చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంపు చేయవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు అమ్మిన యూరియా, ఇతర ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్, ఆన్లైన్ లో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని, ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు తహసిల్దారు కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే యూరియాను కేటాయించాలని, అవసరం లేని చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంప్ చేయవద్దని చెప్పారు. ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలని చెప్పారు. యూరియా, ఇతర ఎరువుల సక్రమ సరఫరాకు ఏర్పాటు చేసిన టాస్క్




ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తనిఖీలు చేయాలని ,అలాగే వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా దుర్వినియోగం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో అక్రమంగా నడుస్తున్న బెల్ట్ షాపులు

– పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు



**కమ్మర్ పల్లి, ఆగస్టు 19(ప్రజాజ్యోతి):** కమ్మర్పల్లి మండలము లోని ఆయా మారుమూల గ్రామాలలో బెల్ట్ షాపులు జోరుగా నడుస్తున్నప్పటికీ మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్న సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తుంన్నాయి. స్థానిక ప్రజల్లో ఆగ్రహానికి దారితీస్తుంది.గ్రామాల్లో బెల్ట్ షాపుల వల్ల మద్యం హేరులై పారుతుంది అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా సిండికెట్ గా మరి గల్లీకి ఒక బెల్ట్ షాప్ ఏర్పాటు చేస్తున్నారని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కిరాణా షాప్ లలో విక్రసితున్నారు. మండలం లో వున్న లైసన్స్ వైన్స్ షాప్‌ల కంటే, గ్రామానికి ఒక్క బెల్ట్ షాప్ వున్నాయి వైన్స్ షాప్ తెరవక ముందే ప్రోదునే బెల్ట్ షాప్ తెరెస్తున్నారు. గ్రామాలలో అర్ధ రాత్రి కూడ మద్యం లభిస్తుంది. పర్మిట్ రూమ్ కాగితలకే పర్మితం కాగా మధ్యన్ని బహిరంగ ప్రదేశలలో తాగుతున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిసలు అవుతూ అనారోగ్యానికి గురవుతూ హాస్పిటల్ పాలవుతున్నారని పేద కుటుంబాలు తారుమారవుతున్నాయి. ఇకనైనా ఈ అక్రమ మద్యం విక్రయాలపై సంబంధిత శాఖ లు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

– వ్యవసాయ అధికారి భాను శ్రీ





**రామారెడ్డి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** మండలంలోని రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమంకి విచ్చేసిన రైతు సోదరులకు పురుగుమందులు షి లింద్ర నాశకాలు వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నానోయూరియా వాడటం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. పురుగు మందులు, శిలీంద్రనాశకాలు సీసా లేదా ప్యాకెట్ పై ఉన్న సూచనలు పాటించాలని, పురుగు మందులు వాడినప్పుడు మాస్క్ గ్లౌజ్ కళ్ళజోడు ఇతర జాగ్రత్తలు పాటించాలని,సరైన మోతాదులో వాడటం వలన పంటకు పర్యావరణానికి హాని జరగకుండా చూడవచ్చని, వాడిన తర్వాత మిగిలిన మందు లేదా ప్యాకెట్లు పిల్లలు మరియు జంతువులకు దూరంగా ఉంచాలని, పిచికారి చేసిన వెంటనే సబ్బుతో చేతులు, కాళ్లు, ముఖం బాగా కడగాలని, వాడిన బట్టలను వేరుగా ఉతకాలలని, విష ప్రభావం లక్షణాలు, తలనొప్పి,వాంతులు, తిప్పటం కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించడం జరిగింది. అలాగె నానో యూరియా వాడకం వల్ల రైతులు ఖర్చు తగ్గించడం దిగుబడి పెంచుకోవడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చని,500 ఎమీల్ బాటిల్ 45 కేజీల సాంప్రదాయ బస్తాకు సమానం దీనిని వాడడం వలన 8 శాతం దిగుబడి పెరిగే అవకాశం ఉందని, 20 నుంచి 25 లీటర్ల ట్యాంకుకు మూడు నుంచి నాలుగు క్యాపుల నానో యూరియా కలిపి పిచికారి చేసుకోవాలి.వరి, మొక్కజొన్న , పత్తి పంటలలో రెండవ మూడవ దఫాలలో పై పాటుగా వేసే యూరియాని ఈ నానో యూరియా పూర్తిగా భర్తీ చేయగలదు మరియు ఈ నానో యూరియా పురుగుమందులతో కలిపి డ్రోన్ల ద్వారా పిచికారి చేసుకోవచ్చు. ఇది రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుంది దీని వలన రవాణా మరియు నిలువ ఖర్చులు కూడా ఆదా చేసుకోవచ్చని సూచించడం జరిగింది. ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ అనుబంధ శాఖలు హార్టికల్చర్ , సెరికల్చర్, ఫిషరీస్, వివిధ రకాల సంబంధించిన శాస్త్రవేత్తలు, నిపుణులు, రైతులకు అనుకూలంగా సమస్యలను అధిగమించేందుకు రైతులకు అర్థమయ్యే విధంగా సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని మండల రైతులు ఆయా రైతు వేదికల ప్రాంగణంలో వీక్షించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ, ఏఈఓ రాకేష్, ఆయా గ్రామాల ఏఈఓ లు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీయస్ రద్దు కై హైదరాబాద్‌లో మహాధర్నా

– కమ్మరపల్లిలో పోస్టర్ ఆవిష్కరణ



**కమ్మరపల్లి ఆగస్టు 19,ప్రజా జ్యోతి.** ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ను (%జూా%) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కమ్మరిపల్లి మండల పిఆర్టియు నాయకులు డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి మంగళవారం కమ్మర్ పల్లి లో మహా ధర్నా గోడ ప్రతులను సంఘ బాధ్యులు ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ హక్కును కాలరాస్తూ సెప్టెంబర్ 2004 నాడు ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంబందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతూ సంఘము రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదీన ఇందిరాపార్క్ హైదరాబాదులో జరుప తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పొద్దుటూరి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అంజాద్ సుల్తాన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాసమూర్తి, నాగభూషణం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధా కిషన్ ,రాష్ట్ర కార్యదర్శి నరేష్, మండల అసోసియేట్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ మండల కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.

## ఉరెసుకుని మహిళ ఆత్మహత్య



**సదాశివనగర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం పద్మాజివాడి గ్రామానికి చెందిన మాదరి అంబిక ఆశ వర్కర్ (40) తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆశవర్కర్ గా విధులు నిర్వహిస్తూ జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొంది. భర్త మరణించగా ఇటీవల తన కుమార్తెకు వివాహం జరిపింది. అప్పుల భారంతో పాటు ఒంటరితనం కారణంగా బాధపడుతూ గత కొంతకాలంగా జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న సదాశివనగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మద్యం సేవించి డ్రైవింగ్ కామారెడ్డి కోర్టు శిక్ష

- మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు ప్రత్యేక శిక్ష
- నిజాంసాగర్ చౌరస్తా వద్ద ఫ్లకార్డ్ పట్టుకొని నిలబడమని ఆదేశం
- రోడ్డు భద్రతకు ముప్పు కలిగించే నిర్లక్ష్యం రుజువు
- ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు %–% కోర్టు కఠిన తీర్పు
- "ఇతరులకు హెచ్చరికగా నిలుస్తుంది" అని పోలీసులు స్పష్టం..



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 19. (ప్రజాజ్యోతి)** కామారెడ్డిలో మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు ప్రత్యేక శిక్ష విధించింది. ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్న కేసులో నిందితుడు మద్యం తాగిన విషయం రుజువవడంతో, కోర్టు ఒకరోజు కమ్యూనిటీ సర్వీస్ శిక్షను ఖరారు చేసింది.ఆదేశాల మేరకు నిందితుడు నిజాంసాగర్ చౌరస్తా వద్ద రోజంతా ఫ్లకార్డు పట్టుకొని నిలబెట్టబడ్డాడు. రోడ్డు భద్రతను తాకట్టు పెట్టేలా నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసినందుకు ఇది సరైన గుణపాఠమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "ప్రాణాలను కాపాడుకోవాలంటే జాగ్రత్తలు తప్పనిసరి" అని వారు గుర్తు చేశారు.ట్రాఫిక్ కానిస్టేబుల్ రమ్య పర్యవేక్షణలో శిక్ష అమలు జరిపారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఎడపల్లి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో నిర్మాణాలు పూర్తి చేసుకుని ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అదనపు కలెక్టర్ అంకిత్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతోతో కలిసి పరిశీలించారు. జైతాపూర్ లో 74 ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభమై, వివిధ దశలలో కొనసాగుతున్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వీటిలో 15 ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిర్మాణాలు పూర్తి అయిన ఇండ్లను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఒక్కో ఇంటి వారీగా పరిశీలన జరిపారు. ఒకటి, రెండు ఇండ్లకు సంబంధించి తుది దశలో అసంపూర్తిగా ఉన్న చిన్న చిన్న పనులను గుర్తించిన కలెక్టర్, యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ళకు బిల్లుల చెల్లింపులు పూర్తి స్థాయిలో జరిగాయా? లేదా అని ఆరా తీశారు. చివరి విడతగా లక్ష రూపాయలు రావాల్సి ఉందని లబ్దిదారులు తెలుపగా, వెంటనే లబ్దిదారుల ఖాతాలలో బిల్లులు మంజూరు చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ళకు విద్యుత్ కనెక్షన్, మిషన్ భగీరథ నీటి సరఫరా వంటి సదుపాయాలను సత్వరమే కల్పించాలని ట్రాన్స్కో ఏ.ఈ ముఖ్తార్ ను, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్ లకు సూచించారు. ప్రారంభోత్సవాల నాటికి, ఏ ఒక్క చిన్న పని కూడా పెండింగ్ లో లేకుండా, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ఇళ్ళ ఆవరణలో ఖాళీ స్థలం ఉన్న చోట పూలు, పండ్ల మొక్కలు నాటించాలని అన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు ముందుకు రాని వారి స్థానంలో, అర్హులైన ఇతర లబ్దిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. కాగా, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల విషయంలో అనవసర ఆడంబరాలకు పోయి అప్పుల ఊబిలో కూరుకుపోకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులకు హితవు పలికారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలోనే వాటికి ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. జైతాపూర్ లో 15 ఇండ్లు ఇప్పటికే పూర్తయ్యాయని, వారం రోజుల్లో వాటికి ప్రారంభోత్సవాలు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు అందరూ వెంటనే నిర్మాణాలను చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీ.డీ పవన్ కుమార్, నివర్తి, స్థానిక అధికారులు ఉన్నారు.

## గణేష్ పండగను శాంతియుతంగా జరుపుకోవాలి

– సిరికొండ ఎస్సై జె రామకృష్ణ





**సిరికొండ, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** గణేష్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని. సిరికొండ ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో మండల పరిధిలోని 200 మంది గణేష్ మండపాల నిర్వాహకులతో మంగళవారం ఎస్సై రామకృష్ణ ఎం ఎన్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించారు.ప్రతి సంవత్సరం సుమారు 160 విగ్రహాలు ప్రతిష్టాపన అవుతున్నందున, ఈసారి తప్పనిసరిగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు, విగ్రహ మండపాలకు ఇన్‌ఛార్జ్ వివరాలు ఇవ్వాలనీ, రాత్రిపూట ఇద్దరు కాపలా ఉండాలి, విద్యుత్ కనెక్షన్‌కి ఏఈ అనుమతి తప్పనిసరి, డీజేలు, క్రాకర్స్ వాడరాదు, సీసీటీవీలు ఏర్పాటు చేయాలి, రాత్రి 10 తర్వాత సౌండ్ బాక్స్‌లు నిషేధం. మండపాలు ట్రాఫిక్‌కి ఆటంకం కలగకుండా ఓపెన్ ప్లేస్‌లలో ఏర్పాటు చేయాలని సూచించారు.మట్టి విగ్రహ ప్రతిష్టాపన చేసి భక్తి గీతాలతో నిమజ్జనం చేసే వారిని ప్రత్యేకంగా సన్మానిస్తామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

## పోత్నూర్‌లో 90 రేషన్ కార్డులు పంపిణీ



**సిరికొండ ఆగస్టు 19( ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం పోత్నూర్ గ్రామంలో ఈరోజు నూతనంగా వచ్చిన 90 రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశంతో మాజీ సర్పంచ్ మంజుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీలర్ బాలయ్య, సెక్రెటరీ అని ల్, కరోబార్ లింగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గాండ్ల నర్సయ్య, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, జుమ్మె నర్సయ్య, పట్ట పూర్ గంగాధర్ గౌడ్, కొక్కెర లింగన్న, సురేందర్ రెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో ఫోటోగ్రాఫర్లకు సన్మానం



**కమ్మరపల్లి ఆగస్టు 19,ప్రజా జ్యోతి.** 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా మంగళవారం రోజున పలువురు సీనియర్ ఫోటో జర్నలిస్ట్ లను ఫ్రెండ్స్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ లుక్క గంగాధర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ కల్చరర్ అకాడమీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫోటోలు సందర్భాన్ని బట్టి కళాత్మకంగా బంధించచడం అంత సులభం కాదన్నారు. ఫోటోలు ఓ తీయని మధుర జ్ఞాపకాలుగా నిలిచిపోతాయన్నారు. మన గతాన్ని, అందుకు సంబంధించిన జ్ఞాపకాలను గుర్తు కు తీసుకువచ్చే ఏకైక ఆధారం ఫోటో చిత్రలేనన్నారు. కళాత్మక నైపుణ్యం క్షణాల్లో ఆలోచించే విధంగా ఫోటోలు ఉంటే , . ఆ ఫోటోలు చిరస్థాయిలో నిలిచిపోతాయని ,అవే మన జ్ఞాపకాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బండి సంపత్ కుమార్ , శానగోండ వాసు, బండ రమణారెడ్డి , మాజీ కార్పొరేటర్ అనుప్, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తిరుమల శ్రీవారిని
## దర్శించుకున్న మాజీ మంత్రి



**కమ్మర్ పల్లి ఆగస్టు 19,( ప్రజా జ్యోతి)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని మంగళవారం బాల్కొండ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఉదయం విఐపీ బ్రేక్ దర్శనంలో పాల్గొన్న ఆయనకు దేవస్థాన అధికారులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.ఆలయ గర్భగుడిలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయ తరఫున తీర్థ ప్రసాదాలను అందజేశారు. తన కుటుంబ సమేతంగా ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం జీవితంలో ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని మాజీ మంత్రి తెలిపారు.

## సిలిండర్ గ్యాస్ లీకేజీతో 4 లక్షల ఆస్తి నష్టం





**సిరికొండ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండూరు గ్రామంలో సిలిండర్ గ్యాస్ లీకేజీ తో 4 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. ఆలస్యంగా అందిన వార్త వివరాకుల్లోకి వెళితే కొండూరు గ్రామానికి చెందిన సుంకటి విజయ కిరాయి ఉన్న ఇంట్లో సోమవారం ఉదయం 7 గంటల 10 నిమిషాల సమయంలో టీ పెట్టడానికి సిలిండర్ ఆన్ చేస్తే గ్యాస్ రావడం లేదు అని భర్తను చూడాలని చెప్పగానే భర్త సాయిలు రెగ్యులేటర్ సరిచేస్తుండగా ఒక్కసారి లీకై పక్కనే ఉన్న దేవుని ఫోటోల దగ్గర ప్రమిదలు వెలుగుతుండగా గ్యాస్ లీక్ అయి ప్రమిదాలపై పడగానే ఒక్కసారిగా మంటలు లేచి ఇల్లంతా దట్టమైన పొగలు కమ్ముకోవడంతో, దిక్కు తోచని స్థితిలో అయోమయంగా ముగ్గురు పిల్లలు వాళ్ళ అత్తమ్మ లోపల పండుకున్నారు. ఏమైతుందో తెలియని పరిస్థితి భార్య భర్తలు ధైర్యం చేసి ఇద్దరు లోపలికి వెళ్లి వారిని బయటికి తీసుకువచ్చారు. కుటుంబం ప్రాణాలతో బయటపడింది. ఈ మంటలలో 8 మాసాల కమ్మలు, 12 తులాల పట్టగొలుసులు, రెండు ఐఫోన్లు, ఒక ఫ్రిడ్జ్, రెండు కూలర్లు, రెండు టీవీలు, 38వేల నగదు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, బ్యాంక్ పాస్ బుక్ లు, పాన్ కార్డులు, గ్యాస్ సిలిండర్ బుక్, పీకో టైలర్ మిషన్, విద్యుత్ మీటర్ తో సహా హౌస్ వైరింగ్ బోర్డులు అన్ని కాళీ బూడిదయ్యాయి, కట్టు బట్టలే తప్ప ఏమి లేక నిరాశ్యులయ్యారు. ప్రజా ప్రతినిధులు గాని అధికారులు గాని ఆదుకోవాలని విజయ భర్త సాయిలు వేడుకుంటున్నారు.

# ఫోరెన్సిక్ విభాగం బలోపేతమే లక్ష్యం

– మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని ప్రారంభించిన ఎస్పీ




మెదక్ (ప్రజాజ్యోతి)ఆగస్టు 19 : నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం మెదక్ జిల్లాకు నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయ ములో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని. అత్యాధునిక పరికరాల తో రూపోందించబడిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాని మెదక్ జిల్లా పోలీసులకు మరింత మెరుగైన సేవలందిం చనున్నది. ఇకపై ఎద్కెనా నేరం జరిగిన ప్రదేశానికి ఫోరెన్సిక్, ఫింగర్ ప్రింట్ అధికారులు, సిబ్బంది ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనంలో చేరుకోని సంఘటన జరిగిన స్థలం నుండి రక్తమరకలు, వ్రేలిముద్రలతో పాటు మరో 14 రకాల ఇతర సాక్ష్యాదారా లను సేకరించి ఈ మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన అధునిక పరికరాలతో పరీక్షలను నిర్వహించి సంబంధిత దర్యాప్తు అధికారికి ప్రాధమిక సాక్ష్యాధారాలను అందజే యడం జరుగుతుందని తెలియజేసారు. ఈ కార్యాక్రమం లో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, ఏఆర్ డియస్పి రంగా నాథ్ డీసీఆర్బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, ఆర్ఐ లు రామ కృష్ణ, శైలందర్, ఫింగర్ ప్రింట్ ఏ ఎస్సై సీఎచ్. మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్‌ల సంక్షేమానికి కృషి

– ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు/ప్రజాజ్యోతి నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్‌ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్‌చెరు శఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ పటాన్‌చెరు వారి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అనిల్, ప్రధాన కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, ప్రతినిధులు శంకర్, మహిపాల్ రెడ్డి, పవన్, సునీల్, అనిల్, సాగర్, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– అవసరమైతే తప్ప బయటకు రావద్దు – ఎంపీడీవో సత్తయ్య



కొండాపూర్ ప్రజా జ్యోతి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున కొండాపూర్ చెరువు అలుగు పరి ఆ నీరంతా మల్కాపూర్ చెరువులో కలుస్తుందని ఎంపీడీవో సత్తయ్య పేర్కొన్నారు. మంగళవారం ఎంపీడీవో సత్తయ్య కొండాపూర్, తెర్పోల్ మధ్య గల బ్రిడ్జినీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యలో కొండాపూర్, తెర్పోల్ మధ్య గల బ్రిడ్జిపై నుండి వరద పెద్ద మొత్తంలో ప్రవహిస్తుందన్నారు. ఆ ప్రవాహంలో చేపలు కూడా మల్కాపూర్ చెరువులోకి వెళుతున్నాయన్నారు. ఎవరు కూడా చేపల వేటకు వెళ్లద్దని అన్నారు. అదేవిధంగా రెండు గ్రామాల నుంచి ఎవరు కూడా ఆ బ్రిడ్జి గుండా వెళ్ళకూడదని సూచించారు. బ్రిడ్జి వద్ద ఈ రెండు గ్రామాల పంచాయతీ సిబ్బంది, పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలందరూ గమనించి ఈ మార్గం గుండా వెళ్లొద్దని కోరారు.

## గ్రామ సభలు నిర్వహించి గ్రామ సమస్యలు పరిష్కరించాలి

– సామాజిక కార్యకర్త రామచందర్



కొండాపూర్ ప్రజా జ్యోతి ప్రజా సమస్యలు రోజు రోజుకు పెరగడంమే తప్ప పరిష్కారం కావడం లేదని సామాజిక కార్యకర్త రామ్ చందర్ ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం కొండాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలను మంగళవారం పరిశీలించడం జరిగిందని పరిశీలనలో భాగంగా సామాజిక కార్యకర్త రామ్ చందర్ మాట్లాడుతూ.. తెలంగాణలోని అనేక గ్రామాలకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక 19 నెలలు గడిచిపోతున్నప్పటికీ, గ్రామాలకు ప్రజాప్రతినిధులు లేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రధానంగా మానవునికి నిత్యజీవితంలో అవసరమయ్యే సురక్షిత త్రాగునీరు అందడం లేదని,గ్రామల పరిసరాలలో సరియైన పరిశుభ్రత లేక ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, దయేరియా వంటి రోగాలతో బాధపడుతూ,కొందరు మృత్యువాత పడుతున్నారు. ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా నిమ్మకునిరురేతింనట్లు వ్యవహరిస్తుందని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. స్పెషలాఫీసర్ పాలనలో గ్రామాల్లో నెలల వారిగా గ్రామసభలు రిజిస్టర్ల నివేదికకు మాత్రమే పరిమితమయ్యాయని, అధికారులు ఆయారామ్! గయారామ్! అనే విధంగా వ్యవహరిస్తున్నారని, తద్వారానే గ్రామీణ ప్రాంతాలు తిరోగమనం దిశగా వెళ్ళిపోతున్నాయని మండిపడ్డారు. వెంటనే గ్రామీణ ప్రాంతాల్లో నెల,నెల క్రమం తప్పకుండా గ్రామసభలు నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలన్నారు.గ్రామ సభలు నిర్వహించని యెడల, ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాని హెచ్చరించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ఉద్యమం

– తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ



కొండాపూర్ ప్రజా జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో విద్య రంగంలో సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం ఉధృతం చేస్తాము అన్నారు తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ..సోమవారం సంగారెడ్డి పట్టణంలోనీ బీసీ హాస్టల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి ఆవిర్భావ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణ మాట్లాడుతూ పాపన్న గౌడ్ స్ఫూర్తితో విద్యార్థుల హక్కులు, విద్యరంగం పరిరక్షణ కోసం తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ ఆవిర్భావించిందన్నారు .అద్దె భావన్నల్లో కొనసాగుతున్న హాస్టల్స్ లకు సొంత భావనలు నిర్మించాలి అన్నారు.హాస్టల్స్ లో ఆహారం నాణ్యత లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యం పాలు అవుతున్నారు అన్నారు.. ప్రభుత్వం వెంటనే సంక్షేమ, గురుకుల హాస్టల్స్ లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టూడెంట్స్ వాయిస్ జిల్లా అధ్యక్షుడు చింతల సాయి కుమార్, కార్యదర్శి శ్రీకాంత్, కరుణకర్, భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు తెగిన చెరువుకుంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

అల్లాదుర్గం ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) అల్లాదుర్గం.. గత నాలుగు ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కు తెగిన చెరువు కుంటను ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సందర్శించి పరిశీలించారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని బట్టి కుంట చెరువుకు గండిపడి దాని పరిసర ప్రాంతాల్లోని పొలాలు, రోడ్లు ధ్వంసం అవడంతో ఈ విషయం తెలుసుకొని మంగళవారం చెరువు వద్దకు చేరుకుని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాలు ఉన్నాయని ముందు సమాచారం ఉన్న ఇరిగేషన్ అధికారులు, ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహ తన నియోజకవర్గంలో జరుగుతున్న నష్టాన్ని పర్యవేక్షించకపోవడం, స్పందించకపోవడం దారుణమన్నారు. చెరువు కుంట తెగడం వలన పంటలు వేసుకున్న రైతులు పంటలు కొట్టుకపోయి తీవ్ర నష్టం జరిగిందని, వీరిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అల్లాదుర్గం మెయిన్ రోడ్డు నుండి గ్రామం వరకు వెళ్లే రోడ్డు భారీ వర్షాలకు ధ్వంసమై, ప్రజల రాకపోకులకు అంతరాయం ఏర్పడిన ప్రజలు అష్ట కష్టాలు పడుతున్న ఈ మంత్రికి పట్టడం లేదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం వర్షాలకు దెబ్బతిన్న చెరువులను, రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు అంజి యాదవ్, మాజీ ఎంపిటిసి దశరథ్, బిఆర్ఎస్ నాయకులు మోహన్ రాథోడ్, సూర్య కుమార్, రవి ,నరసప్ప, లతీఫ్, కాజీమ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ విద్యాధరి క్షేత్ర నిర్వహణ అద్భుతం

– సంతృప్తి వ్యక్తం చేసిన కంచి పీఠాధిపతి
– క్షేత్ర అభివృద్ధిపై వివరించిన చైర్మన్ చంద్రశేఖర శర్మ



వర్గల్ ప్రజా జ్యోతి (19 ఆగస్టు): కంచి పీఠం ఆధ్వర్యంలోని వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర నిర్వాహణ, పనితీరు అద్భుతంగా ఉందని కంచి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ స్పష్టం చేశారు. తిరుపతి క్షేత్రంలోని మహా పాదుకా కంచి మఠంలో చతుర్మాస్య దీక్షలో ఉన్న స్వామివారిని మంగళవారం వర్గల్ క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అభివృద్ధి కమిటీ సభ్యులు స్వామివారిని కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా శ్రీ శారద స్మార్త వేద విద్యాలయం, క్షేత్ర నిర్వహణ, చేపడుతున్న నిర్మాణాలు, అభివృద్ధి పనులు, భవిష్యత్తు ప్రణాళిక తదితర కంచి స్వామివారికి వివరించారు. అలాగే సెప్టెంబర్ 22వ తేదీ నుండి ప్రారంభం కానున్న శ్రీ విద్యాధరి శరన్నవరాత్ర మహోత్సవాల నిర్వహణకు అనుమతి పొందుతూ పొందుతూ స్వామి వారిని ఆహ్వానించారు. శ్రీ కంచి పీఠం ఉత్తరాధికారి శ్రీ సత్య చంద్ర శేఖర సరస్వతి స్వామివారి పరిచయ కార్యక్రమం నిర్వహించగా, వర్గల్ ఆలయం భక్తులకు చక్కటి వసతులు కల్పిస్తూ, గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా విలసిల్లాలని ఆకాంక్షించారు.

# ఘనంగా ఫోటోగ్రఫీ డే



చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు,19 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా చిన్న కోడూరు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున చిన్నకోడూరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఫోటోగ్రఫీ ఒక కళ మాత్రమే కాకుండా చరిత్రను నిలబెట్టే అద్దం క్షణాలను శాశ్వతంగా నిలిపే శక్తి ఫోటోలో ఉందని అన్నారు. ప్రతి ముఖ్య సన్నివేశాన్ని కెమెరాలో బంధించి జీవితకాలం వాటిని పదిలంగా దాచుకొని అలనాటి జ్ఞాపకాలని మళ్లీ మళ్లీ తనివి తీర వీక్షించుకునే అవకాశాన్ని ఇచ్చే తీపి గుర్తులు. ప్రతి ఫోటో వెనక ఓ జ్ఞాపకం, ఓ కథ, ఓ అనుభూతి దాగుంటుంది. మనకి దూరంగా ఉన్న దూరమైన వారిని దగ్గరగా చూపేదే ఫోటో భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఫోటోగ్రాఫర్లు తమ వృత్తిని మరింత అభివృద్ధి చెందాలన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ దాసరి చంద్రం, ఎర్ర నర్సయ్య, కృష్ణ కటికం రవి, శ్రీనివాస్. కనకయ్య, స్వామి సురేందర్ రెడ్డి, ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత తీర్చాలని సిద్దిపేట, కరీంనగర్ రాజీవ్ రహదారి పై మహాధర్నా

– సిద్దిపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారి దిగ్బంధం




చిన్న కోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 19 ఎరువుల కొరత తో రైతు లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎరువుల కొరత తీర్చాలాని డిమాండ్ చేస్తూ సిద్దిపేట నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్దిపేట కరీంనగర్ రాజీవ్ రహదారి పై చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.. సుమారు గంట పాటు రాజీవ్ రహదారి దిగ్బంధం చేసారు. బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు.. కెసిఆర్ ప్రభుత్వం లో లేని ఎరువుల కొరత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎట్లా వచ్చింది.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కొరతని అన్నారు.. గత సమైక్య పాలన లో కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎట్లా అయితే క్యూ లైన్ లు కట్టి యూరియ కోసం పడిగాపులు కచారో అట్లనే మళ్ళీ పునరావృతం అయిందన్నారు... కెసిఆర్ ప్రభుత్వం ముందు చూపుతో పంట కు ముందే గోదాం ల్లో స్టాక్ పెట్టించే వారని.. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపు చూస్తుందని మండి పడ్డారు.. కాంగ్రెస్ ప్రభుత్వం.. దేశం లోని బీజేపీ ప్రభుత్వం రెండు ఎరువులు ఇవ్వడం లో విఫలం అయ్యారని. ఎరువులు తెస్తారా రాజీనామా చేస్తారా అనేది ఆలోచించుకోవాలన్నారు.. కెసిఆర్ ప్రభుత్వం గ్రామానికి, రైతు పంట పొలం దగ్గరికే యూరియ వచ్చేదని నేడు యూరియ దుకాణం దగ్గరికి పోయిన దొరికే పరిస్థితి లేదని మండి పడ్డారు.. ఎరువుల కొరత తీర్చకుంటే రాబోయే రోజుల్లో తీవ్ర పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ప్యాక్స్ చైర్మన్ లు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కౌన్సిలర్స్ పార్టీ సీనియర్ నాయకులు, విద్యార్థి, యువజన మహిళా నాయకులు.. బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వివరాలు నమోదు చేసుకోవాలి

– ఎస్సై లింగం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) మండలంలో వినాయక మండపాలు, విగ్రహాల వివరాలను పోలీస్ శాఖ ఆన్ లైన్ పోర్టల్లో నమోదు చేసుకోవాలని నర్సాపూర్ ఎస్సై లింగం నిర్వాహకులకు సూచించారు.




రానున్న వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీస్ యంత్రాంగం సంసిద్ధమై ఉందన్నారు. వినాయక చవితి మొదలు, నిమజ్జనం తేదీ, సమయం, ప్రయాణించే దారి, మండప ప్రదేశం తదితర వివరాలను పొందుప రచాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు కృషి చేయాలని, మట్టి విగ్రహాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని, వెంటనే డయల్ 100ను సంప్రదించాలని సూచించారు.

## ఫోటోగ్రాఫర్‌ల సంక్షేమానికి కృషి

రేగోడ్ ప్రజా జ్యోతి (19 ఆగస్టు): ఫోటోగ్రాఫర్ ల సంక్షేమానికి తాను ఎప్పటికీ కట్టుబడి ఉంటానని రేగోడు మండల ఫోటోగ్రఫీ మండల అధ్యక్షుడు దోసపల్లి లక్ష్మణ్ తెలిపారు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రేగోడ్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఫోటోగ్రాఫర్లకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ప్రధాన కార్యదర్శి శ్యామ్ కోశాధికారి వీరేశం పూర్ణచందర్ తుల్జారం అంబదాస్ శరత్ అంజి లక్ష్మణ్ పాండు మహేష్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రామపంచాయతీలలో స్పెషల్ అధికారుల జాడ ఎక్కడ

– కనిపించని స్పెషల్ అధికారులు
– గ్రామపంచాయతీలలో కుంటుపడిన పారిశుద్ధ్య సమస్యలు

తొగుట ఆగస్టు 19 (ప్రజా జ్యోతి ):కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున. ప్రజాక్షేత్రంలో వ్యతి రేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు వెళ్లే ధైర్యం చేయలేక గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ అధికారుల పాలన అంటూ ప్రజలను మరోసారి మోసం చేస్తూ నేటి వరకు స్పెషల్ అధి కారులు కనిపించకుండా కనీసం వారి వారి గ్రామాలలో ఆయా గ్రామానికి ఎవరు స్పెషల్ అధికారీ అనే విషయం కూడా తెలియకుండా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సందర్భంగా చందాపూర్ తాజా మాజీ సర్పంచ్ బొడ్డు నరసింహులు యాదవ్ మాట్లాడుతూ స్పెషల్ అధికారుల పరిపాలన అంటూ కాలం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పారిశుద్ధ్య సమస్యను గాలికి వదిలేసి, ఆరు గ్యారెంటీ ల విషయంలో ప్రజలను ఎలా మభ్యపెట్టిందో సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తర్వాత స్పెషల్ అధికారుల పరిపాలన అంటూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉ ండటం వల్ల గ్రామపంచాయతీలలో ఎక్కడికి అక్కడ సమస్యలు పేరుకుపోయి బ్లీచింగ్, మురుగునీరు విద్యుత్ దీపాల సమస్యలతో గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దోమల బెడద ఎక్కువ ఉండడంవల్ల ప్రజల అనారోగ్య మలేరియా వివిధ రోగాలతో బారిన పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నిస్తూ ప్రజలపై ప్రజారోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. , ప్రజా పాలన అని మార్పుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ప్రజలను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతూ చోద్యం చూస్తూ ఉందని ఇదే వైఖరి కొనసాగితే ప్రజాక్షేత్రంలో ప్రజల తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.



## ఎరువుల దుకాణాలు ఆకస్మిక తనిఖీ



జగదేవపూర్: ఆగష్టు 19(ప్రజాజ్యోతి) జిల్లా కలెక్టర్, సిద్దిపేట వారి ప్రత్యేక ఆదేశాలనుసారం జగదేవపూర్ మండలంలోని ఎరువుల దుకాణాలను రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా జగదేవపూర్ తహసిల్దార్ శ్రీమతి నిర్మల మరియు మండల వ్యవసాయ అధికారి వసంతరావు లు మాట్లాడుతూ జగదేవపూర్ మండలంలో నేటి వరకు 800 మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయని ఇంకా 55 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సన్న చిన్నకారు రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. రైతులు అవసరం ఉ న్నంతవరకే యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు యూరియాకు ప్రత్యామ్నాయం గా నానో యూరియాను వాడినట్లయితే తక్కువ ఖర్చుతో పాటు కాలుష్యాన్ని కూడా నివారించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణదారుల స్టాక్ రిజిస్టర్లను మరియు గోడౌన్లను తనిఖీ చేసి ఈ పోస్ మిషన్ స్టాకు తో భౌతిక నిల్వలను సరిపోల్చి చూశారు. ఎవరైనా డీలర్లు గరిష్ట చిల్లర ధర (%వీఖ్రా%) కన్నా ఎక్కువకు యూరియా అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం




**శేరిలింగంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని అల్విన్ క్రాస్ రోడ్స్ అతిథి బ్యాంకెట్ హాల్‌లో శేరిలింగంపల్లి బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 24 ఆదివారం కేటీఆర్ అధ్యక్షతన జరగనున్న ఆత్మీయ సమావేశనికి సన్నాహకంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఆదివారం సమావేశం కోసం విస్తృతంగా చర్చించడం, సూచనలు సలహాలు తెలుసుకోవడం జరిగింది. నియోజకవర్గం భవిష్యత్తు కార్యాచరణ పార్టీ అభివృద్ధికి సంబంధించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజాదేవి, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, పురుషోత్తం యాదవ్, వాళ్ళ హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్, సతీష్ రావు, రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య,రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్,శామ్లెట్ శ్రీనివాస్, శేరిలింగంపల్లి అన్ని డివిజన్‌ల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక జకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000/- ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్)ని మంజూరు చేయించి ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 131 డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎన్టీఆర్ నగర్ వాసులు కుర్వ రంగన్న కి రూ.36,500/-, 130 డివిజన్ సూరారం కాలనీ వాసులు ఆకుల డానియల్ కి రూ.25,000/-, 125 డివిజన్ గాజులరామారం వసూలు పి.నాగేష్ కి రూ.37,500/- సీఎంర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పలు ఆహ్వానాలు అందజేసిన నియోజకవర్గం ప్రజలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం నుండి వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చిన ప్రజలతో కలిసి వాళ్ళ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు, ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు గత మూడు సంవత్సరాల క్రితం రావలసిన వేత్తనం ఇప్పించిన బిఆర్‌టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 19(ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి ఏరియా సెంట్రల్ యూనివర్సిటీ లో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికులు, బిల్డర్ విష్ణువర్ధన్ రెడ్డి, దగ్గర కార్మికులు దేవరం, రమేష్ చంద్ర సాహు, సంతోష్ మాత్రే, రంజిత్ కుమార్, యోగేబ్ధర్, గురు ప్రసాద్ బహే, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి భవన నిర్మాణ పనులు చేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల భవన నిర్మాణం బిల్డర్ విష్ణువర్ధన్ రెడ్డి... ఆ ఆరుగురు కార్మికులకు గత 2021 మూడు సంవత్సరాల క్రితం ఇవ్వాల్సిన వేతనం మొత్తం (రెండు లక్షల యాభై) వేలు 2,50,000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు భవన నిర్మాణ బిల్డర్ ని ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వాళ్లను ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ పట్టించుకోక పోవడంతో, అడిగి విసుగు చెందిన భవన నిర్మాణ కార్మికులు, దేవారం, రమేష్ చంద్ర సాహూ, రంజిత్ కుమార్, యోగేబ్ధర్ బహే, సంతోష్ మాత్రే, గురు ప్రసాద్ బహే, ఈ కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి భవన నిర్మాణ కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి భవన నిర్మాణ బిల్డర్ విష్ణువర్ధన్ రెడ్డి, దగ్గరికి బయలుదేరి బిల్డర్ తో పలుమార్లు చర్చించి కార్మికులకు రావలసిన వేత్తనం మొత్తం (రెండు లక్షల యాభై) వేల రూపాయలు.. 2,50,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ, ఈ కాలంలో కూడా మంచి మనసున్న కార్మిక నాయకుడు నిత్యం కార్మికులకు ఏ ఆపద వచ్చిన న్యాయం చేసి ఆదుకుంటున్న కార్మిక నాయకుడు రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం

- సకలములో వస్తున్న డబ్బులు ఖాతాల్లో జమ
- సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**తాండూర్ ఆగస్టు 19 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి సర్కార్ ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ ఐదు లక్షల సహాయం అందిస్తుంది. దీంతో తాండూరు మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన సుమారు 104 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి. ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారుల ఖాతాలో స్థానిక నాయకులు, అధికారులు చెప్పిన విధంగా డబ్బులు జమ కావడంతో మాజీ ఎంపీపీ శరణు బసప్ప, కరణ్ కోట్ మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్ ల సమక్షంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాజ్కుమార్, శరణు బసప్ప లు మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడిగా గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా రూ 5 లక్షల రూపాయలు ఇస్తామని చెప్పిన మాట ప్రకారం నేడు ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఇల్లు మంజూ రైన లబ్ధిదారులకు విడుతలవారీగా బిల్లు మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటివరకు 34 మంది బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధిదా రులలో 30 మందికి ఒక్కొక్క రికి ఒక లక్ష రూపాయల చొప్పున ఖాతాలో డబ్బులు జమ అయ్య యని చెప్పారు. సకాలంలో డబ్బులు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందంతో ఒకరికొకరు మిఠాయిలు పంచుకుని స్థానిక నాయకులతో పాటు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు శివకుమార్, సునీల్, శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు టి అనిల్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బి రాజు, మైనారిటీ నాయకులు అల్తాఫ్, ఇమ్రన్, రాఫిఫ్,గ్రామస్తులు లొంగటి నర్సిములు, బాయమోల వెంకటేశ్, పట్నం వెంకటేష్, కట్టెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు

- దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టిన వైద్యశాఖ
- పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించిన
- డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీంద్ర యాదవ్





**తాండూర్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకుగాను వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా తాండూర్ వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డిఎం హెచ్ ఓ రవీంద్ర యాదవ్ స్థానిక ఆశ కార్యకర్తల సమక్షంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దోమల వలన తాండూరు పట్టణంలో విజృంభిస్తున్న డేంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణ కోసం ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తాండూరు పట్టణంలోని ఇందిరానగర్,మల్రెడ్డిపల్లి బెగ్గర్స్ కాలనీ పర్యటించానని చెప్పారు.ఇప్పటి వరకు రాజీవ్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలో కేసులు అధికంగా నమోదయ్యాయని వివరించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిలువలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మురుగునీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవడం తోపాటు వేడి చేసిన నీటిని సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రకాష్, వైద్య సిబ్బంది ఏఎన్ఎం పార్వతి, పార్వతీ, ఆశ కార్యకర్త,లు శ్రీదేవి, ఇందిరా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బోయ రవిరాజు తదితరులు పాల్గొన్నారు.

# గతంలో కూడ కుక్కలను పట్టుకొని పోయి ఏం చేశారు

- ఇప్పుడు కుక్కలను పట్టుకొని వెళ్లి ఏం చేస్తారు - కాలనీలో వీధి కుక్కలను పట్టడానికి వచ్చిన మున్సిపల్ సిబ్బందికి ప్రశ్నించిన జనాలు
- ఆదివారం కుక్కల దాడిలో గాయపడిన ఖాన్ కాలనీకి చెందిన పలువురు







**పరిగి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలో ఆదివారం 20 నుంచి 25 మందికి కుక్క కాటు వేయడంతో పరిగి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కు సంబంధించిన బృందం వీధి కుక్కలను పట్టుకొని పరిగి మున్సిపల్ ఆఫీస్‌కి తరలిస్తున్నట్లు మున్సిపల్ సిబ్బంది వారు తెలిపారు.

కుక్కలతో సతమతమవుతున్న జనాలు గత సంవత్సరం కూడ కుక్కలను పట్టుకొని పోయి ఏం చేశారు మళ్లీ ఇప్పుడు కుక్కలను పట్టుకొని వెళ్లి ఇప్పుడు ఏం చేస్తారని మున్సిపల్ సిబ్బంది ప్రశ్నించగా "కుక్కలను పట్టుకొని పోయి ఏదో చేస్తామని మళ్లీ వదిలేస్తామని" సరైన జవాబు ఇవ్వడం లేదని, అలా ఏదో చేసి వదిలిన కుక్కలే ఇవాళ దాడి చేస్తున్నాయని ఖాన్ కాలనీ వాసులు వాపోయారు. ఆదివారం కుక్కల దాడిలో ఖాన్ కాలనీకి చెందిన 6 మందికి పైగా గాయ పడ్డరని అన్నారు. చిన్న పిల్లలను పాఠశాలను పంపలేక పోతున్నామని అన్నారు. కుక్కలు కాలనీలోని వీధులలో మొత్తం గుంపులుగా తిరుతు న్నాయని పెద్ద వాళు కూడా భయాక్రాంతులకు గురి అవుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైన మున్సిపల్ కమీషనర్ కాస్త పట్టణంలోని సమస్యలపై కూడ శ్రద్ధ పెట్టాలని అలాగే కుక్కల బెడద నుండి కాపాడాలని కాలనీ వాసులు కోరుకుంటున్నారు.

# భారీ వర్షాల సందర్భంగా ప్రజలు అప్రమతంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 19(ప్రజాజ్యోతి) :** భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి సూచించారు. మంగళవారం కస్లాబాద్ చెరువు (నందివాగు ప్రాజెక్టు) వద్ద ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో, ఎస్పీ స్వయంగా చెరువు కట్టను, ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిని చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అక్కడి పరిస్థితులపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, ఆయన కొన్ని కీలక సూచనలు జారీ చేశారు.

**అనవసర ప్రయాణాలు మానుకోండి:** చెరువు పరిసర ప్రాంతాలకు అవసరం లేని పక్షంలో ప్రజలు వెళ్లకూడదు. అపరిచితులు, పర్యాటకులు ఈ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు. పిల్లలు, వృద్ధుల భద్రత ముఖ్యం: చెరువులో నీటి మట్టం పెరిగినందున, తల్లిదండ్రులు తమ పిల్లలను, అలాగే వృద్ధులను చెరువు దగ్గరికి వెళ్లనివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

**రాత్రి వేళల్లో కార్యకలాపాలు వద్దు:** మత్స్యకారులు రైతులు రాత్రి వేళల్లో చెరువు దగ్గర కార్యకలాపాలు చేయకూడదని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రమాదాల గురించి సమాచారం ఇవ్వండి: చెరువు వద్ద ఎటువంటి ప్రమాదకర పరిస్థితులను గమనించినా, వెంటనే డయల్ 100 లేదా సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. తద్వారా తక్షణ సహాయక చర్యలు చేపట్టవచ్చని ఎస్పీ తెలిపారు. నిరంతర గస్తీ: ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి, చెరువు వద్ద క్రమం తప్పకుండా పోలీసు గస్తీ బలగాలు అందుబాటులో ఉంచాలని ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షా కార్యక్రమంలో వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి మోమిన్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. వెంకట్ పాల్గొన్నారు.పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రజల భద్రతకు కట్టుబడి ఉందని, విపత్కర పరిస్థితుల్లో అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు.

# ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- సిజిఆర్ సంస్థ ఆధ్వర్యంలో డిగ్రీ కాలేజీలో మొక్కలు నాటిన
- మహేశ్వరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా సంగి రమేష్ - సిజిఆర్ సంస్థ ప్రతినిధి సాత్విక




**మహేశ్వరం, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి) :** ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహేశ్వరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా సంగి రమేష్, సిజిఆర్ సంస్థ ప్రతినిధి సాత్విక అన్నారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో నేడు మహేశ్వరం మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా సంగి రమేష్ గారి అధ్యక్షతన సిజిఆర్ సంస్థ ప్రతినిధి సాత్విక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సంగి రమేష్ గారు మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ గత 15 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం 36 లక్షల మొక్కలు నాటించిందని, కోటిమొక్కల లక్ష్యాన్ని చేరుకునే మార్గంలో భాగంగా నేడు తమ కళాశాలను ఎంచుకొని సుమారు 80 మొక్కలకు పైగా నాటారని అన్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ చేపడుతున్న కార్యక్ర మాల పట్ల ఆకర్షితులయ్యానని తెలియజేస్తూ సంస్థని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా శ్రీహరి రెడ్డి కన్వీనర్ ఏకో క్లబ్, డా.జహేదా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి, శ్రీదేవి, డా.గోపాల్, డా.ఉపేందర్ మరియు విద్యార్థులు, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం..

### విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన






**పరిగి, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) :** మహిళలపై జరుగు తున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, అలాగే పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, 19 ఆగష్టు మంగళ వారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని దేఫడీల్స్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు తోపాటు పరిగి ఎస్ఐ బి మోహన కృష్ణా సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీం ఇంచార్జ్ నర్సిములు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు వివరించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి, 100 డయల్, షీటీం నం-181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం సైబర్ నేరాలపై అవగాహన (నం: 1930) తోపాటు వివిధ అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామానంద్, అధ్యాపక బృందం, వికారాబాద్ కళాబృందం ఇంచార్జ్ అశోక్, విద్యార్థులు, విద్యార్థినులు, మరియు షీ టీం సభ్యులు బి. సవిత్రి తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ పుస్తకాలు అందుచేత



**పరిగి, ఆగష్టు 19 (ప్రజా జ్యోతి) :** శిక్షణ ఫౌండేషన్ ఎఫ్ఎల్ఎన్ పుస్తకాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సుల్తాన్పూర్ తాండ ఉపాధ్యాయుడు మంచన పల్లి శ్రీనివాస్, పి.ఆర్.టి.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారు. పరిగి మండల పరిధిలోని 50 ప్రభుత్వ పాఠశాలలకు శిక్షణ ఫౌండేషన్ తేజస్ నెట్వర్క్ దాతల సహకారంతో పుస్తకాలను అందించారు. ఈ పుస్తకాలను రాయడం, చదవడం, వల్ల వెనుకబడినటువంటి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, విద్యార్థులు అందరూ కూడా ఈ పుస్తకాలను ఉపయోగించుకొని భాష, గణిత సామర్థ్యాలను, ఇంగ్లీష్‌లో కూడ విధ్యార్థులకు సులభంగా అర్థం అయ్యే విధంగా అలాగే వారి నైపుణ్యాలు ను విద్యార్థులు, మెరుగుపర్చుకోవాలని తెలిపారు. సుమారుగా 2715 మంది విద్యార్థులకు ఈ.ఎఫ్.ఎల్.ఎన్. పుస్తకాలను అందించడం జరిగిందని శిక్షణ ఫౌండేషన్ మెంటర్ జి.రమేష్ తెలిపారు.

## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు





**బషీరాబాద్ ఆగస్టు 19 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలంలోని ఎక్మాయి గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ శామప్ప, 100 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో హైదరాబాదులో మంగళవారం రోజు గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత, మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వికారాబాద్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, ఎక్మాయి గ్రామ నాయకులు సాయి రెడ్డి, నర్సింలు, మంజునాథ్, దుస్యాంత్ రెడ్డి, అర్జున్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన రెవిన్యూ అధికారి

- రూ.15వేల నగదును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు



**తాండూర్ ఆగస్టు 19 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పురపాలక సంఘం రెవెన్యూ విభాగంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న రమేష్ రూ.15 వేల లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు ఏసీబీ, డిఎస్పి ఆనంద్ కుమార్ వెల్లడించారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తాండూర్ పట్టణంలోని సర్వేనెంబర్ 26లో గల ప్లాటులో నిర్మించిన షెడ్డుకు హౌస్ నెంబర్ కేటాయించడం కోసం రూ 15వేల రూపాయల లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసిబి అధికారులను ఆశ్రయించినట్లు చెప్పారు. దీంతో మంగళవారం రోజు ఏసిబి డిఎస్పి



ఆనంద్ కుమార్ నేతృత్వంలోని ఏసీబి అధికారుల బృందం మధ్యాహ్నం సమయంలో తాండూర్ మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రమేష్ రూ.15 వేల రూపాయలను లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రమేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకోవడం జరిగిందని డి.ఎస్.పి ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతుందని పేర్కొన్నారు.

## ఫోటోగ్రఫీలో రాణిస్తున్న పల్లవి ప్రభాకర్ రెడ్డి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి): "ఒక ఫోటో కెమెరాలో బంధిస్తే అది చిరస్థాయిగా నిలుస్తుంది. ఇరవై సంవత్సరాల క్రితం దిగిన ఫోటో కూడా జ్ఞాపకాలను మళ్లీ మేల్కొలుపుతుంది. ఆ ఫోటో విలువను నిజంగా అర్థం చేసేది ఫోటోగ్రాఫర్ మాత్రమే" అని పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన పల్లవి ప్రభాకర్ రెడ్డి ఫోటోగ్రఫీలో రాణిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఎగ్జిబిషన్లలో పాల్గొని రాష్ట్రస్థాయి బహుమతులు గెలుచుకున్నారు. రాచర్ల గొల్లపల్లిలో పల్లవి ఫోటో స్టూడియో నిర్వహిస్తూ, వివిధ చిత్రాలను కెమెరాలో బంధించి చిరస్థాయిగా నిలిపారు. ఈ క్రమంలో ఆయన రాష్ట్రస్థాయిలో అనేక అవార్డులు అందుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పల్లవి ప్రభాకర్ రెడ్డి సహా అన్ని ఫోటోగ్రాఫర్ లకు హృదయపూర్వక శుభాకాంక్షలు.



## అప్పర్ మానేరును సందర్శించిన కాంగ్రెస్ నేతలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి): కురుస్తున్న వర్షాలతో అప్పర్ మానేరు ప్రాజెక్టు నిండిపోగా, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఆధ్వర్యంలో పలువురు పార్టీ నాయకులు ప్రాజెక్టును సందర్శించారు. ఈ కార్యక్రమంలో సద్ది లక్ష్మారెడ్డి, షేక్ గౌస్, కోమిరిశెట్టి తిరుపతి, గుండాడి రాంరెడ్డి, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, బండారి బాల్ రెడ్డి, గంట బుచ్చగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన కాలం రైతులకు అనుకూలంగా మారిందని, రాబోయే రోజుల్లో పంటలకు ఎలాంటి నీటి సమస్యలు ఎదురుకావని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బోధన-భ్యాసన సామాగ్రి మేళా..

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామంలోని పెద్ద బడిలో టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ మేళాను నిర్వహించారు. ఈ మేళాలో వివిధ గ్రామాల ప్రభుత్వ



పాఠశాలలు పాల్గొన్నాయి. విద్యా బోధనలో వినూత్న పద్ధతులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు లక్ష్మి బోధన-భ్యాసన సామాగ్రిపై వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ గాలిపల్లి కృష్ణ హరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండార కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

కొడిమ్యాల,ఆగస్ట్ 19,(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం




ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆశావర్కర్లకు వేతనాలు సకాలంలో ఇవ్వకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశావర్కర్లకు ఫిక్స్ వేతనం,ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జీవలక్ష్మి,రూప,సత్యమ్మ,స్వప్న,యేసులత,జలజ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు కూలిన ఇల్లు,శిథిలవస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాల మెట్లను సందర్శించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ,ఆగస్టు 19 ప్రజాజ్యోతి ప్రతినిధి: కోరుట్ల పట్టణంలోని 19 వార్డులో అకాల వర్షాలకు కూలిపోయిన ఇండ్ల ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు,కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తో కలిసి మంగళవారం రోజున సందర్శించారు.. అనంతరం బాధిత కుటుంబాలతో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే తక్షణ సహాయాన్ని అందజేసేలా కృషి చేస్తానని, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని కుటుంబానికి భరోస ఇచ్చారు.పట్టణం లోని 2 వార్డ్ హాజీపుర లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉర్దూ మీడియం లో శిథిలావస్థలో ఉన్న పాఠశాల యొక్క భవన మెట్లను పరిశీలించారు.కోరుట్ల మున్సిపల్ కమిషనర్ నీ తక్షణమే చర్యలు తీసుకొని శిథిలావస్థలో ఉన్న పాఠశాల యొక్క మెట్లను తొలగించాలని కోరారు... ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,19 వార్డ్ మాజీ కౌన్సిలర్ నయీం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,2 వ వార్డ్ ఇంచార్జి ముజ్జూ, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వసీం, అయ్యూబ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి) ఫోటోగ్రఫీ చాలా గొప్ప వృత్తి అని వృత్తి ద్వారా గొప్ప అనుభూతి అనుభవం ఇస్తుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యా సంస్థలు అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా వేడుకగా నిర్వహించినటువంటి ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఫోటోగ్రఫీకి చాలా ప్రత్యేకత ఉన్నదని ఫోటోగ్రఫీ ద్వారా ప్రజల్లో చైతన్య కల్పించవచ్చని వారు తెలిపారు.ఫోటోగ్రఫీ వృత్తి ద్వారా ఆనందంతో పాటు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటామని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపు పొందిన వృత్తి అని గుర్తు చేస్తూ దీని ద్వారా ఎన్నో రకాలుగా మనం ఆనందం పొందుతామని ముఖ్యంగా గడిచిన రోజుల విషయాలను సమగ్రంగా తెలుసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తుందని వారు చెప్పారు. వ్యవహార శైలిని సైతం పెంపొందించే లక్షణం ఫోటోగ్రఫీకి ఉన్నదని,ఇది ఏ వేడుక ఉండదని ఫోటోగ్రఫీ వల్లనే చేసుకునేటువంటి వేడుకలు సంపూర్ణంగా పరిగణిస్తారని వారు చెప్పారు. ముఖ్యంగా ప్రజల్లో పలు విషయాల పట్ల ప్రముఖంగా ప్రభుత్వ యంత్రాంగం పట్ల విస్తృతంగా అవగాహన కల్పించడంలో సఫలీకృతులు అవుతున్నారని తెలుపుతూ ప్రభుత్వానికి సైతం చేయూతగా ఉంటూ పలు సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజానికి అన్ని వేళల్లో విశిష్టంగా సేవలు అందిస్తున్న పలు దినపత్రికల ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ఎండి సుకుర్, ఏ బాల కిషన్ రావు, గుంటపల్లి స్వామి, జనార్దన్,మోసీం, శ్రీధర్,జి కిరణ్, రంజిత్,యు. దామోదర్,సన్మానం పొందిన వారిలో ఉన్నారు.పత్రికా రంగానికి చేయూతనిస్తూ వారి అభివృద్ధికి సహకరిస్తున్న నరేందర్ రెడ్డిని పలువురు ఫోటోగ్రాఫర్లు సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ప్రిన్సిపాల్స్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చౌరస్తా నుండి కాల్వ శ్రీరాంపూర్ వెళ్ళే రోడ్డు విస్తరణ పనుల వేగవంతం

### ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను అతి త్వరలో పూర్తిచేయడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన నిధులను సమకూర్చి రోడ్డు విస్తరణలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఆర్అండ్ బి గదులను కూల్చివేసి వాటి స్థానంలో కొత్తగా రూ. 65 లక్షల నిధులతో చేపట్టిన గదుల నిర్మాణ పనులను మంగళవారం రోజున స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణిజ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామని అన్నారు. కొత్త గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, గాజుల రాజమల్లు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సతీష్,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, , కిషోర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అందరికీ విద్య - అందరి బాధ్యత

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్

చొప్పదండి, ఆగస్టు 19(ప్రజా జ్యోతి): ఉల్లాస్ (అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) పథకంలో భాగంగా చొప్పదండి మండలం రేవెల్లి లో సోమవారం వాలంటీర్ టీచర్లకు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు,




రిసోర్స్ పర్సన్ ముల్కల కుమార్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ విద్య అనేది మానవ హక్కు అని, ఒక సమాజం అభివృద్ధి చెందాలంటే అందరికీ విద్య అందాలన్నారు. భారత ప్రభుత్వం ఈ ఆలోచనతోనే ఉల్లాస్, ఎవరీ వన్ కెన్ షైన్ అన్న థీం తో నవభారత జాతీయ అక్షరాస్యత కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఉల్లాస్ ప్రధానంగా వయోజన అక్షరాస్యత పై దృష్టి పెడుతుందని, చదవలేని రాయలేని పెద్దలను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది వారిని గౌరవంగా జీవించేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అన్నారు. విద్య ద్వారా ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో వారిని చైతన్యవంతులుగా చేయడమే ఉల్లాస్ ధ్యేయమన్నారు. 2022 నుంచి 2027 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో సంవత్సరానికి కోటి చొప్పున 5 కోట్ల మందిని అక్షరాస్యులుగా చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

## రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన తెలిపిన వార్డు ప్రజలు

జగిత్యాల టౌన్,ఆగస్ట్ 19, (ప్రజాజ్యోతి) జగిత్యాల పట్టణంలోని 38వ వార్డులో గల పార్క్ లైన్ యావరోడ్డుకు వెళ్లే దారిలో రోడ్డుపై వర్షం నీరు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక నీటు వాటము వెళ్ళటానికి ఆస్కారం లేకుండా ఉండటం వల్ల వార్డు ప్రజలు వరి నాట్లు నాటి నిరసన తెలియజేశారు.అసలే ఇది ఇరుకుగా ఉండే దారి. వాహనదారులు పాదాచార్లకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అసలే రోడ్డు మంచిగా ఉన్నప్పుడు ఈ దారిలో ఎదురెదురుగా వాహనాలు వస్తేనే ట్రాఫిక్ జామ్ అవుతుంది.వర్షం పడిన నీరు రోడ్డుపై నిలిచి వచ్చిపోయే వారికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ దారిపై రాత్రి పగలు లేకుండా నిత్యం వాహనాలు ప్రయాణిస్తుంటాయి దీనికి తోడు ఈ రోడ్డుపై అంబులెన్స్ వాహనాలు కూడా ప్రయాణిస్తుంటాయి దీనికి తోడు రోడ్డుపై ద్విచక్ర వాహనాలను నిలుపుతూ ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్నారు.ప్రయాణికులకు తప్పని తిప్పలు గా మారింది.చాలాసార్లు అధికారులకు విన్నవించుకున్న గాని వారు తూతూ మంత్రంగా వాటిని సరిచేసి వెళ్లడం జరుగుతుంది. యధా రాజా తథా ప్రజా అన్నట్టు మళ్లీ వర్షం పడితే నీళ్లు అలాగే రోడ్లపైకి వర్షపు నీరు రావడం వల్ల మంగళవారం రోజు కాలనీవాసులు వరి నాట్లు వేసి వాళ్లు నిరసన తెలియజేశారు.ఈ దారిలోనే ప్రసవానికి వచ్చే గర్భిణీ స్త్రీలు వాళ్లు నడుస్తుంటే జారిపడిన రోజులు కూడా చాలా ఉన్నాయి.ఒక చిన్నపాటి వర్షానికి చిత్తడిగా మారిన ఈ రోడ్డు అతిపెద్ద వర్షం పడితే చెప్పలేని పరిస్థితిగా ఏర్పడుతుందని వార్డ్ ప్రజలు వాపోతున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి ఈ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.





## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న..

సుల్తానాబాద్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి) అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు లు అన్నారు, మంగళవారం సుల్తానాబాద్ పట్టణంలోని



మానసిక వికలాంగుల కేంద్రం లో కందుకూరి పద్మ ప్రకాష్ రావు (పెద్దన్న ), దంపతుల పెద్ద కుమారుడు సాయి నిఖిల్ (యు.ఎస్.ఎ ) పుట్టినరోజు సందర్భం గా మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం జరిగింది,,, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిఐ సుబ్బారెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ అయిల రమేష్ , ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ చీకట్ల మొండయ్య , బిరుదు కృష్ణ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని... ప్రతి ఒక్కరూ పుట్టినరోజు... పెళ్లిరోజులకు సంబంధించి వికలాంగుల మధ్యలో వేడుకలు జరుపుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు సామల హరికృష్ణ , కొమురవెల్లి భాస్కర్, యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు తుమ్మ రాజ్ కుమార్, దేశెట్టి రమేశ్, సత్యం , పరుశురాములు.వికలాంగుల కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకాలు పేదలకు వరంలాంటివి

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి: కోరుట్ల పట్టణంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన 75,08,700/- డెబ్బై ఐదు లక్షల ఎనిమిది వేళ ఏడువందల రూపాయల విలువగల 75 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చేక్కలను పంపిణీ చేసారు.పేదింటి అడపిల్లల పెళ్లి చేసే తల్లితండ్రులకు ఎంతో అసరగా నిలుస్తుందని, ఆడపిల్లల తల్లితండ్రులకు చేయూతనిస్తుందని ప్రతి పేదింటి పిల్లల పెళ్ళికి అండగా నిలుస్తుందని కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకాలు పేద ప్రజలకు వరంలాంటివి ప్రతి పేద కుటుంబాలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం బిఅర్ఎస్ అధ్యక్షుడు రాజేష్, పట్టణ బిఅర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు ఫహీం,మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మండల బిఆర్ఎస్ యూత్ నాయకులు, వాషిక్,అస్లాం అర్బస్,ఆనంద్, అజీమ్,ఆజ్మాట్,ఉమార్,అబిద్,తహసీర్,మాజీ మండల,పట్టణా బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## సామాజిక కార్యకర్త అబ్బు షాన్ జన్మదిన వేడుకలు

కోరుట్ల ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి: కోరుట్ల పట్టణానికి చెందిన సమాజిక కార్యకర్త పేద ప్రజల ఆశ జ్యోతి, ఆపన్న హస్తుడు, అబ్బు షాన్ జన్మదిన వేడుకలు కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అబ్బు షాన్ వృత్తి రీత్యా స్టార్ కార్ ఏసీ కార్ ఫిలింఫ్ నడిపించుకుంటూ ముందుకు సాగుతున్నారు.ఇట్టి జన్మదిన వేడుకల్లో ప్రముఖులు వ్యాపారావేత్తలు సమాజిక కార్యకర్తలు అభిమానులు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు తెలిపారు.అబ్బు షాన్ మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒకరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపుతు తనపై ప్రేమ ఆప్యాయత అభిమానం ఎల్లపుడు ఇలానే ఉండాలని కోరారు. జన్మదిన వేడుకల్లో మిత్ర బృందం, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నూతన సాగు విధానంపై అవగాహన

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నూతన సాగు పద్ధతుల అమలులో భాగంగా రైతులకు ప్రయోజనం కలిగించే ఏ డబ్ల్యూ డి (%ూాఔణ%) ప్రత్యామ్నాయ తడి, పొడి విధానం సాగు విధానంపై భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయి. ఈ తడి, పొడి పద్ధతిలో నీటి వినియోగాన్ని సమర్థవంతంగా తగ్గించడమే కాకుండా, రైతులకు కార్బన్ క్రెడిట్ల రూపంలో అదనపు ఆదాయం పొందే అవకాశమూ ఉంటుంది. ఈ పథకం ను అగ్రి క్యాప్చర్ సంస్థతో భాగస్వామ్యంలో జికెఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ ముందుకు తీసుకువస్తోంది.ఈ ఏ డబ్ల్యు డి(%ూాఔణ%) పథకాన్ని గ్రామస్థాయిలో రైతులకు,గ్రామసభలకు వివరించేందుకు, స్థానిక స్థాయిలో స్టేక్‌హోల్డర్లతో ఓ అవగాహన సమావేశం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం 20వ ఆగస్టు 2025 బుధవారం ఉదయం ఖమ్మం జిల్లాలోని ఏన్కూర్ మండలం ఎర్రబోడుతండ గ్రామంలో జరగనుంది. ఈ సమావేశానికి రైతులు, స్వయం సహాయ సంఘాల సభ్యులు , రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, ఎఫ్ పి ఓ లు స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవో లు, వ్యవసాయ శాఖ అధికారులందరూ హాజరుకావాల్సిందిగా జికెఎఫ్ సంస్థ విజ్ఞప్తి చేస్తోంది.ఈ సమావేశంలో ఏ డబ్ల్యు డి (%ూాఔణ%) సాగు విధానం యొక్క అవసరం,అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పద్ధతి ద్వారా నీటి వినియోగంలో వచ్చే మార్పులు,అలాగే కార్బన్ క్రెడిట్ల ద్వారా రైతులకు వచ్చే ప్రయోజనాల గురించి ప్రత్యేకంగా చర్చించనున్నారు. ఇది రైతులకు శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన పెంచే కార్యక్రమంగా నిలవనుంది. గ్రామస్థాయిలో ప్రజలకు స్పష్టత కలిగించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన సమావేశం నిర్వహించబడుతోంది.

## న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు

**చోరీ కేసులు ఛేదించేందుకు ప్రతేక పోలీస్ బృందాలు**

**గంజాయి సరఫరా, వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు**

**రెండు నెలల్లో 114 గంజాయి బ్యాచ్ అరెస్టు, పలు కేసుల్లో 11 లక్షల విలువ చేసే గంజాయి స్వాధీనం**

**టౌన్ ఏసీపీ రమణమూర్తి**



ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:

స్థానిక బహిరంగ మద్యపానం, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లోసమయానికి మించిషాపులుతెరవడం, పని లేకున్నా రోడ్లపై రావడం,పుట్టినరోజు వేడుకలు రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి పబ్లిక్ న్యూసెన్స్ చేస్తే సిటీ పోలీసు యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.చోరీ కేసులను చేదించేందుకు మూడు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతం చేసినట్లు టౌన్ ఏసీపీరమణమూర్తి తెలిపారు. చోరీ సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు త్వరితగతిన కేసు ఛేదించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు.త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పేర్కొన్నారు.నగరంలోని పలు ప్రాంతాలలో రికార్డు అయిన సిసి కెమెరాల పుటేజ్ ఆధారంగా అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.గంజాయి సరఫరా,వినియోగన్ని సమూలంగా నియంత్రించేందుకు నగరంతో పాటు శివారులో ప్రాంతాలలో డివిజన్ పోలీసుతో పాటు టాస్క్ ఫోర్స్, సిసిఎస్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయని,ఈ ప్రయత్నాలలో భాగంగా ఈ ఏడాది జులై, ఆగస్టు నెలలోనే ఖమ్మం డివిజన్ లో 38 కేసులు నమోదు చేసి 167 మంది గంజాయి బ్యాచ్ లను గుర్తించి, 114 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. 11 లక్షల విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## జంతర్ మంతర్ లో నిరసనలకు హాజరై మద్దతు తెలిపిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక గ్రామీణ బ్యాంకులను ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, ప్రైవేటీకరణ ఆపేయాలని అఖిల భారత ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఉ




ద్యోగుల సంఘం ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కొనసాగిన నిరసన కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం హాజరై మద్దతు ప్రకటించారు. అండగా ఉంటామన్నారు.రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో ఈడబ్ల్యూఎస్ కమిషన్, కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో కొనసాగుతున్న 36 గంటల నిరసన దీక్షకు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు.కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అభయమిచ్చారు.ఈ కార్యక్రమాల్లో పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక చేయూత

భద్రాచలం,ఆగస్టు 19,ప్రజాజ్యోతి :

వేముల తన్మయి 5వ తరగతి విద్యార్థినికి వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తరుపున చిన్నారి విద్య నిమిత్తం రూ 5,000/- చెక్ ను వాసవి క్లబ్ అధ్యక్షులు తోకల నాగేశ్వరరావు, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని ఉన్నత చదువులు చదవి కుటుంబ అభ్యున్నతికి కృషి చేయాలని వక్తలు కోరారు.ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ కోశాధికారి గుడుమాసు సత్యనారాయణ, సంకా కృష్ణార్జునరావు విద్యార్థిని తల్లి వేముల లక్ష్మి మరియు తాత కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యలు పై చలో ప్రజా భవన్

సత్తుపల్లి ఆగస్టు19(ప్రజా జ్యోతి):

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు పెంచాలని,కార్మికుల యొక్క సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 22న తలపెట్టిన చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రగతిశీల సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ పి ఎస్ సి డబ్ల్యూ యు కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు.సింగరేణి క్వార్టర్ సింగరేణి పిఓ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులతో జరిగిన గ్రూప్ మీటింగ్ జనరల్ బాడీలో శరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం




ఖజానా అవసరం లేదని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులకు చాలా చోట్ల పిఎఫ్ లు అందించడం లేదని వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని వారు అన్నారు. సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న జరుగు కార్యక్రమానికి కార్మికులందరూ దరఖాస్తులతో ప్రజా భవన్ తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి రమేష్, ఎం రవి, జీ రమేష్,ఎం నాగరాజు,ఎస్ జయరాజు, శ్రీ లక్ష్మీ, రాణి జయమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లోనీ



విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు కట్టుదిట్టంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ విద్యా శాఖ పరిధిలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పర్చాలని అన్నారు. భవిత కేంద్రాల మరమ్మత్తు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలు తెలుసుకొని, ఫాలో అప్ చేస్తూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు సెలవు మంజూరు అంశంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని అన్నారు.టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. ప్రతి వారం తక్కువ ఎఫ్.ఆర్.ఎస్. ఉన్న 5 మండలాల కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్.ఆర్.ఎస్. అమలు, పాఠశాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించుకోవాలని అన్నారు.యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించి వివరాలను అప్ డేట్ చేయాలని,ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలకు వైద్య శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను అందించాలి

బోనకల్, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):

ప్రజలందరికీ ఆరోగ్యాన్ని



అందించడంలో ఆర్ఎంపీల పాత్ర చాలా ఉందని జిల్లా ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు తన అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని రావినూతల గ్రామంలో మంగళవారం ఆర్.ఎం.పి గోపి నివాసం వద్ద ఆ సంఘం మండల అధ్యక్షులు యంగల గౌతం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ తెలంగాణలోని ఆర్ఎంపీలకు వైజ్ఞానిక శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీ, పీఎంపీల సేవలను మెరుగుపరచాలన్నారు.గత ప్రభుత్వంలో ఇచ్చిన 429జీవోలను అమలు చేసి




వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసి వాళ్ళ స్థాయిలో వైద్యం అందే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న వాళ్లపైన కేసులు బనాయించడం,అరెస్టు చేయడం అనేది ఈ సమస్యకు పరిష్కారం కాదన్నారు.సంఘం మండల అధ్యక్షులు యం గౌతం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తమకి ఇచ్చిన జీవోలు అమలు చేసి ఆర్ఎంపీలకు పరిధి విధించి ఆ పరిధిలో వైద్యం చేసే విధంగా చేయడమే దానికి సరైన పరిష్కార మార్గమని తెలిపారు,దాడులు జరుగుతున్నాయని వైద్యవృత్తికి దూరంగా ఉండకుండా ప్రాథమిక చికిత్స అందిస్తూ జాగ్రత్తలు పాటించాలన్నారు, సంఘ సభ్యులకు అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు జేడి మూర్తి,ఎస్కే హాసన్,ఎస్కే పెంటూ సాహెబ్,మండల కార్యదర్శి టీ బాలు,మండల కమిటీ సభ్యులు మర్రి కరణం,సుధాకర్,పలు మండలాల ఆర్ఎంపిల నాయకులు,స్థానిక ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

## భద్రాచలంలో బీఈడీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భద్రాచలం, ఆగస్టు 19,ప్రజాజ్యోతి :

భద్రాచలంలోని ఐస్ మ్యాజిక్ ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయ విద్యా కళాశాల (గిరిజన సంక్షేమ శాఖ) 2004-2005 బ్యాచ్ బీఈడీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, అదిలాబాద్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి ఈ బ్యాచ్ పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమ్మేళనానికి పూర్వ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. ప్రభుదయాల్, అధ్యాపకులు సుధాకర్, గోపి వరప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాజీ ప్రిన్సిపాల్ ప్రభుదయాల్ మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో విద్యా ప్రమాణాలను పెంచడానికి అప్పటి కలెక్టర్ గిరిధర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ ప్రకాష్ కృషి ఫలితంగా 1999లో




గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీకి అనుబంధంగా ఈ కళాశాల ప్రారంభమైందని తెలిపారు. ఈ కళాశాల ద్వారా వేలమంది ఉపాధ్యాయులు తయారయ్యారని, 2004-2005 బ్యాచ్‌లో 100 మందిలో 95 మంది ఉపాధ్యాయులుగా, నలుగురు ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు పొందారని తెలియజేశారు. దేశం, సమాజం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులకు ఉత్తమ విలువలతో కూడిన విద్యను అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాలు నిర్దేశించుకుని ఏకాగ్రతతో కృషి చేస్తే తప్పకుండా విజయం సాధించవచ్చని అన్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తనకు చాలా ఆనందాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరి జయబాబు, కనిగిరి రామకృష్ణ, ప్రసాద్ రెడ్డి, సీతారామమ్మ, మంగతాయారు, కూరం పద్మ, శేఖర్, రమేష్, హనుమంత్, హేమచందర్, గోపాల్ రాజ్, తలండి లక్ష్మణ్, నాగేశ్వరరావు, పరమయ్య, చందర్, వీరేందర్, వెంకటేశ్వర్లు, సిద్దేశ్వరరావు, సుబ్బారావు, శేషుమాంబా, వెంకట కుమారి, సత్యవతి, లీలావతి, కృష్ణవేణి, చిన్నబాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంపు

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు పంటను విక్రయించాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



స్థానిక భారత ప్రభుత్వం ఖరీఫ్ 2025-26 సీజన్ కు పంట ఉత్పత్తులపై కనీస మద్దతు ధర పెంచడం జరిగిందని, నిర్దేశించిన మద్దతు ధరకు రైతులు తమ పంటను విక్రయించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్వింటాకు వరి కామన్ గ్రేడ్ రూ.2369, గ్రేడ్ ఏ రూ.2389,జొన్నలు హైబ్రిడ్ రూ.3699,మాల్దండి రూ.3749,సజ్జలు రూ.2775,రాగులు రూ.4886,మొక్కజొన్న రూ.2400,కందులు రూ.8000,పెసర్లు రూ.8768,మినుములు రూ.7800,పల్లికాయ రూ.7263,పొద్దు తిరుగుడు గింజలు రూ.7721,సోయాబీన్ ఎల్లో రూ.5328,నువ్వులు రూ.9846,నైజర్ సీడ్ రూ.9537,పత్తి పొడగాటి మధ్య రకం (29.5-30.5) రూ.8110,మధ్య రకం (24.5- 25.5) రూ. 7710 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.మద్దతు ధర అంశాన్ని రైతులు గమనించి తమ పంట ఉత్పత్తులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని, అదనపు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## సరోజిని వృద్ధాశ్రమంలో ఘనంగా చేతన పుట్టినరోజు వేడుకలు

భద్రాచలం, ఆగస్టు 19,ప్రజాజ్యోతి :

భద్రాచలంలోని కూనవరం రోడ్డులో ఉన్న సరోజిని వృద్ధాశ్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తన కుమార్తె చేతన







భూక్యా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ క్లాసిక్ షరీఫ్, పట్టణ ప్రముఖులు కొప్పుల మురళి, జిందా ముఖ్య అతిథులుగా హాజరై అన్నదానం చేశారు. చేతన పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.అదేవిధంగా, ప్రభుత్వ ఉపాధ్యాయులు దారావత్ భాస్కర్, ఆశ దంపతుల కుమారుడు జెస్సిక్ కార్తికేయ పుట్టినరోజు వేడుకలను కూడా ఇదే వృద్ధాశ్రమంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు మాన్ సింగ్, చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్, వసంత, భాస్కర్, ఆశ తదితరులు పాల్గొన్నారు. తమ పిల్లల పుట్టినరోజులను వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ద్వారా వారు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

## కార్మికులకు రూ. 26 వేల కనీస వేతనం ఇవ్వాలి - టీయూసీఐ డిమాండ్

భద్రాచలం ,ఆగస్టు 19,ప్రజాజ్యోతి :

కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




యూనిట్ డిమాండ్ చేసింది. సోమవారం సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో జరిగిన సమావేశంలో, టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి ఈ మేరకు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 20 నెలలు కావస్తున్నా, కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మున్సిపల్, గ్రామ పంచాయతీ, కేజీబీవీ, మధ్యాహ్న భోజన పథకం, ఆశా, అంగన్‌వాడీ కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మహాలక్ష్మి' మహిళా పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో, టాక్సీ డ్రైవర్లు పని కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో డ్రైవర్లకు నెలకు రూ. 12,000 ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గోనెల రమేష్, సహాయ కార్యదర్శి నూపా భాస్కర్, కోశాధికారి పాయం వెంకన్న, జిల్లా నాయకులు వేల్పుల రమేష్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

# పెట్రో, డీజిల్‌పై పన్నులు ఎత్తేయాలి

మొదటిపేజీ తరువాయి..



చేసుకుంటుంది. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రాపగాండ చేస్తుంది. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పిజి రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుంది. ఒక వైపు ప్రతి నెల వేలాది రూపాయాలు పెట్రోల్, ఎల్పిజి, డీజిల్ రూపంలో భారం మోపుతూ.. జిఎస్టి స్లాబ్ మార్పు వలన కేవలం పదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే.. దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి.. దాదాపు అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయి. పెట్రోల్, డీజిల్, ఎల్పిజిపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోండని అన్నారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశం సందర్భంగా కొన్ని కీలకమైన ప్రజా సమస్యలను మీ దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశంతో ఈ బహిరంగ లేఖ రాస్తున్నానని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ప్రజల పక్షాన మా వాదనను వినిపించడం మా కర్తవ్యంగా భావిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నేతన్నల సంక్షేమానికి కేసీఆర్ గారి నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇచ్చింది. ప్రజల అభిప్రాయాలను ఏ కోశానా పట్టించుకోని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేనేత వస్త్రాలపై 5శాతం జీఎస్టీ విధించింది. చేనేత వస్త్రాలపై ఇప్పుడున్న 5 శాతం జిఎస్టిని కూడా పూర్తిగా రద్దు చేయాలని మరోసారి నేను బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాను.జీఎస్టీలోని 12 శాతం స్లాబ్‌ను రద్దు చేసి, పేద, మధ్యతరగతి ప్రజలకు ఏదో మేలు చేస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇది ప్రజలను మభ్యపెట్టే మరో 'జుమ్లా' తప్ప మరొకటి కాదు. మొత్తం జీఎస్టీ పరిధిలోని 22 లక్షలకోట్లకు పైగా వచ్చే ఆదాయంలో ఈ 12 శాతం స్లాబ్ వాటా కేవలం 5 శాతం మాత్రమే. ఇంత నామమాత్రపు వాటా ఉన్న స్లాబ్‌ను రద్దు చేసి,అందులోని వస్తువులను వేరే స్లాబుల్లోకి మార్చి దేశ ప్రజలందరినీ ఉద్ధరించినట్లు- మోడీ ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. గత దశాబ్ద కాలంగా పాలు, పెరుగు, పప్పు, ఉప్పు లాంటి నిత్యావసరాలపై కూడా జీఎస్టీ విధించి సామాన్యుడి నడ్డి విరిచింది మీ బీజేపీ ప్రభుత్వం. ఇంతేకాదు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను అడ్డగోలుగా పెంచి లక్షల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపింది. ఈ పాపాలను కప్పిపుచ్చుకోవడానికే ఇప్పుడు స్లాబ్ రద్దు అంటూ లీకులు ఇస్తూ ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. గత పన్నెండేళ్లుగా బీజేపీ పాలనలో విపరీతంగా పెరిగిన ధరలతో దేశ ప్రజలు అల్లాడిపోతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల సంపదను లూఠీ చేస్తున్న ఈ భారాన్ని తగ్గించకుండా, జీఎస్టీలో నామమాత్రపు మార్పులు చేయడం తో ప్రజలకు ఒరిగే ప్రయోజనం శూన్యం. పెంచిన పెట్రో, ఎల్పీజీ ధరలను తగ్గిస్తేనే రవాణా భారం తగ్గి ఆటోమెటిక్ గా ధరాభారం తగ్గుతుంది. ఇక పెట్రో ధరలను పన్ను రూపంలో కాకుండా సెస్సుల రూపంలో పెంచడం మీరు తీసుకున్న మరో అప్రజాస్వామిక నిర్ణయం అనడంలో ఎలాంటి సందేహం లేదు. పన్నుల రూపంలో పెంచితే వచ్చిన ఆదాయంలో రాష్ట్రాలకు వాటా ఇవ్వాల్సి వస్తుందన్న అక్కసుతో పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచి మీరు రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బకొట్టాలని చూశారు. బలమైన రాష్ట్రాలు ఉంటేనే బలమైన కేంద్రం ఉంటుందన్న సమాఖ్య స్ఫూర్తిని మరిచి మీరు వ్యవహరించారు. అందుకే పెట్రో, ఎల్పీజీ రేట్లను తక్షణమే తగ్గించడంతో పాటు- సెస్సులను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కాళేశ్వరం కమిషన్‌పై హైకోర్టులో సవాల్



మొదటిపేజీ తరువాయి..

నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు.. ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది.

కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టుకు వెళ్లారు. ఈ మేరకు ఇద్దరు హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు.

రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ వేసిందని.. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కేసీఆర్, హరీష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వానికి ఏది కావాలో కమిషన్ నివేదిక ఆ రకంగా ఉందని ఆరోపించారు. వీరి పిటిషన్లు 2025, ఆగస్ట్ 20న విచారణకు వచ్చే అవకాశం ఉన్నట్లు- తెలిసింది. కేసీఆర్, హరీష్ రావు పిటిషన్లపై హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందని ఉత్కంఠ నెలకొంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బారాజ్‌ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విచారణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. 2024, మార్చి 14న జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పా-టైన ఏకసభ్య న్యాయవిచారణ కమిషన్ దాదాపు 15 నెలల పాటు విచారణ జరిపింది. వీటికి సంబంధించిన డీపీఆర్, డిజైన్లను పరిశీలించిన కమిషన్.. విజిలెన్స్ రిపోర్ట్ ఆధారంగా ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకులను విచారించింది. విచారణలో భాగంగా అప్పటి సీఎం కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, ఇరిగేషన్ మినిస్టర్ హరీష్ రావును కూడా కమిషన్ విచారించింది. అధికారులు, క్రాంటాక్టర్లు, రాజకీయ నాయకులు ఇలా మొత్తం 115 మందిని విచారించి వారి స్టే-టె-÷-మంట్లు- రికార్డ్ చేసింది కమిషన్. వారి వాంగ్మూలాలను విశ్లేషించి తుది రిపోర్టును తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించింది. కాళేశ్వరం ఫైనల్ రిపోర్ట్ ప్రభుత్వానికి చేరడంతో అందులో ఏముందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ కాపీ ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వానికి కోరగా.. అందుకు సర్కార్ నో చెప్పింది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టును నేరుగా అసెంబ్లీలోనే టేబుల్ చేసి చర్చ జరుపుతామని స్పష్టం చేసింది. ఈ తరుణంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై స్టే ఇవ్వాలని కోరుతూ కేసీఆర్, హరీష్ రావు కోర్టు మెట్లు ఎక్కడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# బెట్టింగ్ యాప్‌లకు ముకుతాడు

మొదటిపేజీ తరువాయి..

మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్‌ను ఇకపై తీవ్ర నేరంగా పరిగణించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ వేదికగా బెట్టింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని, భారీ జరిమానాలు విధించే విధంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లును రూపొందించినట్లు- కేంద్రం తెలిపింది. ఇకపై ఆన్ లైన్ గేమింగ్ ఫ్లాట్‌ఫామ్స్‌పై కేంద్రమే నేరుగా నిఘా పెట్టనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్స్ ఆగడాలకు మన దేశంలో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. చేపకు గాలం వేసినట్టు- కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. వందకు రూ. రెండొందలు.. రూ. వెయ్యికి రెండు వేలు, మూడు వేలు ఇస్తూ మెల్లిగా ఊబిలోకి లాగుతున్నారు. ఈజీ మనీ కోసం అత్యాశతో కొందరు, వ్యసనాల బారిన పడి ఇంకొందరు.. పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలు మునిగి తేలుతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువత వరకే పరిమితమవగా..ఇప్పుడది ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, సాఫ్ట్వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు..అనే తేడా లేకుండా ప్రతి రంగానికి చేరింది. ప్రతి వంద మందిలో దాదాపు 95 శాతం మంది చేతులు కాల్చుకుని, ఆర్థికంగా చితికిపోతున్నారు. డబ్బుల కోసం కొందరు అడ్డదారి తొక్కుతుండగా..అవమానంగా భావించేవారు తమ ప్రాణాలతోపాటు కుటుంబ సభ్యుల ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకపై ఈ ఆన్ లైన్ బెట్టింగ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఆన్ లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపింది. ఏదైనా పెద్ద ఘటన.. లేదంటే కుటుంబ సభ్యులు వీటి బారినపడి బలైన చోట మాత్రమే ఫిర్యాదు ఆధారంగా పోలీసులు స్పందిస్తున్నారు. లేదంటే ఇది తమ పనికాదన్నట్టు- లైట్ తీసుకుంటు-న్నారనే విమర్శలున్నాయి. పలువురు సినీ, క్రీడా ప్రముఖులు ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఈ యాప్స్‌పై నిషేధం ఉంది. అయిన ప్పటికీ నిఘా వ్యవస్థల కళ్లుగప్పి కొందరు వీటిని వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బెట్టింగ్ యాప్స్‌పై చర్యలకు కేంద్రం సిద్ధమైనట్లు- తెలుస్తోంది. ఇకపోతే రాజస్థాన్‌లోని కోటా- బుందిలో రూ.1507 కోట్లతో కొత్త విమానాశ్రయ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.8307.74 కోట్లతో హైబ్రిడ్ యాన్యుటీ- మోడ్‌లో భువనేశ్వర్ బైపాస్ నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాజస్థాన్‌లోని కోటా-బురిడీలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కోటా ఎయిర్‌పోర్ట్‌కు 440.06 హెక్టార్ల భూమి, రూ.1507 కోట్ల మంజూరుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అలాగే.. ఒడిశాలో కటక్-భువనేశ్వర్ 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. రూ.8307 కోట్ల వ్యయంతో భువనేశ్వర్ రింగ్‌రోడ్డు నిర్మాణాం చేపట్టానున్నారు. కోట-బుండి గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని రూ.1507.00 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. భారీగా పెరిగిన వాహనాల రద్దీని క్రమబద్ధీకరించడానికి ఒడిశాలో కటక్-భువనేశ్వర్ మధ్య 6 లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ అప్రూవల్ తెలిపిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కటక్, భువనేశ్వర్, ఖోర్ధా నగరాల నుండి ట్రాఫిక్‌ను మళ్లించడం ద్వారా ఒడిశా, ఇతర తూర్పు రాష్ట్రాలకు గణనీయమైన ప్రయోజనాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ సరుకు రవాణా సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని.. అలాగే ఈ ప్రాంతంలో సామాజిక-ఆర్థిక వృద్ధిని పెంచుతుందని పేర్కొన్నారు.

## రామంతాపూర్ విద్యుత్ దుర్ఘటనపైహెచ్‌ఆర్‌సి సీరియస్

మొదటిపేజీ తరువాయి..

కొట్టడంతో ఆరుగురు మృతి చెందిన ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్ అయింది. సుమోటోగా కేసును స్వీకరించింది. హైదరాబాద్ రామంతపూర్‌లో కృష్ణ జన్మాష్టమి శోభ యాత్రలో ఆరుగురి ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదకరమని ఐఈ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ దుర్ఘటనకు కారణం, అధికారుల నిర్లక్ష్యం, తక్షణ పరిష్కార చర్యలు, బాధితుల కుటుంబాలకు పరిహారం.. భద్రతా చర్యలపై సెప్టెంబర్ 22వ తేదీ లోపు సమగ్ర నివేదిక సమర్పించాలని సీఎండీకి ఆదేశాలు జారీ చేసింది. రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా రాత్రివేళ గోకుల్ నగర్ యాదవ సంఘం దగ్గర శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలమంది యాదవులు, ఇతర కులస్తులు పాల్గొని పూజలు చేశారు. సంబురంగా పిల్లలతో ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. రాత్రి 9 గంటలకు రథంలో శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఉంచి.. శోభాయాత్ర మొదలుపెట్టారు. ఈ యాత్ర గోకుల్ నగర్ యాదవ సంఘం నుంచి ప్రారంభమై ఓల్డ్ రామంతాపూర్, ఆర్టీసీ కాలనీ, శారదనగర్ మీదుగా సాగింది. రాత్రి 12.15 గంటలకు గోకుల్ నగర్ యాదవ సంఘానికి చేరే క్రమంలో రథాన్ని లాగే వెహికల్ మొరాయించింది. ఎంతకీ స్టార్ట్ అవ్వకపోవడంతో దగ్గరలోనే ఉంది కదా అని సుమారు15 మంది రథాన్ని మండపానికి లాగే ప్రయత్నం చేశారు. అదే సమయంలో జోరుగా వర్షం పడుతున్నది. పై భాగంలో వేలాడుతున్న కేబుల్ వైర్‌కు తాకి రథం ముందుకు వెళ్లలేదు. దీంతో కర్రలతో ఆ కేబుల్ వైర్‌ను పైకి లేపేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో మెయిన్ వైరు తెగి రథానికి తాకడంతో ముందు ఇనుప కడ్డీని లాగుతున్న ఐదుగురు ఎగిరిపడ్డారు. వారిని పట్టుకుని ఉన్న మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దుర్ఘటనలో కరెంట్ షాక్ తగిలి మొత్తం ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇటీవల రాష్ట్రంలో పలుచోట్ల టీవీ, ఇంటర్నెట్ కేబుళ్ల (వైర్లు) ఏర్పాటులో నిర్లక్ష్యంతో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. తాజాగా హైదరాబాద్ రామంతాపూర్‌లో ఐదుగురి మృతికి రోడ్డుకు అడ్డంగా లాగిన కేబుల్ తెగి విద్యుత్‌లైనుపై పడటమే కారణమని విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం) అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీంతో మంగళవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో భట్టి సమీక్షా నిర్వహించారు. అనుమతులు లేకుండా ఎలాంటి విద్యుత్ కనెక్షన్లు ఉన్నా వెంటనే తొలగించాలన్నారు. కేబుల్ వైర్లు తొలగింపునకు ఏడాది సమయం ఇచ్చినా ఆపరేటర్లు స్పందించలేదన్నారు. వారి నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులతో సమీక్షించిన భట్టి వరుస ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారకంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేయాలన్నారు.




# విద్యా ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు

మొదటిపేజీ తరువాయి..




ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. విద్య, ఉద్యోగాల్లో మాత్రమే రిజర్వేషన్లు ఉండాలని.. రాజకీయాల్లో అవసరం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి లేదని... నిజంగా చిత్తశుద్ధి ఉంటే, బీసీల జాబితాలో ముస్లింలను ఎందుకు చేరుస్తున్నారని అన్నారు. బీసీలకు ఇప్పటికే బీసీ-బీ, బీసీ-ఈ, ఈబీసీ కింద రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని... రిజర్వేషన్లు విద్య, ఉద్యోగాల్లో మాత్రమే ఉండాలని... రాజకీయాల్లో మాత్రం ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశర చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం యూరియా ఇవ్వడం లేదు అని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని.. రైతుల ఇబ్బందులకు నిజమైన కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా సరిగ్గా జరగడం లేదని... ఎరువుల దుకాణాల్లో యూరియా దొరక్కపోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై నెట్టడం సిగ్గుచేటని అన్నారు రామచందర్ రావు.రాబోయే రోజుల్లో ఏ శక్తి అడ్డొచ్చినా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వికారాబాద్ జిల్లా పేరును అనంతగిరి జిల్లాగా మారుస్తామని.. అనంతగిరి పర్యాటక కేంద్రంగా దక్షిణ ఊటీగా ప్రసిద్ధి చెందిందని, అనంత పద్మనాభస్వామి ఆశీర్వాదంతో రానున్న రోజుల్లో వికారాబాద్‌లో బీజేపీ మూడు అసెంబ్లీ స్థానాలు గెలుస్తుందని అన్నారు రామచందర్ రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీజేపీని గెలిపించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ప్రజలు ఇప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీజేపీని చూస్తున్నారని.. గత బీఆర్ఎస్,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ ఒకే తీరుగా పాలనలో వైఫల్యం చెందాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితబంధు, రైతుబంధు అంటూ మాయమాటలు చెప్పి, సరిగ్గా అమలు చేయక మోసం చేసిందని... అందుకే ప్రజలు వారిని ఇంటికి పంపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా కింద ప్రతి రైతుకి 15 వేలు ఆర్థిక సాయం ఇస్తామని హామీ ఇచ్చింది కానీ.. వాస్తవానికి రెండు విడతల్లో కేవలం రూ.6 వేలు మాత్రమే ఇచ్చారని.. ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. వికారాబాద్‌లో రాబోయే మున్సిపాలిటీ-ఎన్నికల్లో కూడా బీజేపీ గెలుపు ఖాయమని.. విద్యావంతులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసాన్ని గుర్తించారని అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం ఇప్పటికే 12 లక్షల కోట్లను కేటాయించిందని.. తెలంగాణ అభివృద్ధి కోసం డబుల్ ఇంజిన్ సర్కారు అవసరమని అన్నారు.ప్రతి కార్యకర్త, నాయకుడు ప్రజల ఇళ్లకు వెళ్లి కేంద్రం చేస్తున్న అభివృద్ధి పనులు వివరించాలని అన్నారు.

## భవిష్యత్ అంతా హార్టికల్చర్‌దే

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. మిగతా అన్ని రంగాల కంటే వ్యవసాయరంగానికే అత్యంత ప్రాధాన్యం ఉంది. భవిష్యత్తు అంతా వ్యవసాయానిదే. గత 4 సంవత్సరాల క్రితం కరోనా సమయంలో అన్ని వ్యవస్థలు మూతపడినా, నాగలి ఆగలేదు. రైతు శ్రమ ఆగలేదు. ఇంకా ఎక్కువ మొత్తంలో దిగుబడులు సాధించడం జరిగింది. హార్టికల్చర్ విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉటుందని, విద్యార్థులుగా ప్రావీణ్యతను పెంచుకుంటే, సాఫ్ట్ వేర్ ఉద్యోగుల కన్నా, మీకు ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు మొత్తం కోర్సులో సగానికి కన్నా ఎక్కువ రోజులు పొలాల్లో ఉండి, వ్యవసాయంలో ప్రావీణ్యం సంపాదించుకోవాలని, రైతు చేసే వ్యవసాయ విధానాలను పరిశీలించాలని తెలిపారు. హార్టికల్చర్ పంటలను అభివృద్ధి చేస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, దేశంలో లక్ష కోట్లతో పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, పామాయిల్ దిగుమతి తగ్గించాలంటే, ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న 13 లక్షల ఎకరాలలో ఉన్న పామాయిల్ పంటను 70 లక్షల ఎకరాలకి విస్తరించినట్లయితే, డిమాండ్ ను అధిగమించడానికి అవకాశం ఉంటు-ందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 2.65 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేయడం జరుగుతుందని, ఆయిల్ పథకాన్ని అమలు చేయడంలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలోఉందని, రానున్న 4 సంవత్సరాలలో రాష్ట్రంలో పామాయిల్ పంటను 10 లక్షల ఎకరాలకు రాష్ట్రంలో విస్తరించడానికి ప్రణాళిక చేయడం జరిగిందన్నారు. కూరగాయలు, పండ్ల తోటలతో పాటు-గా జాజి, వక్క, మెకడమియా లాంటి అన్ని పంటలను పండించడానికి తెలంగాణ నేలలు అనుకూలంగా ఉన్నాయని అన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967